
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 287 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 1 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 287 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 31 August 2024 PAGES : 8 PRICE : 5/-

# అప్రమత్తంగా ఉండాలి



- సీఎస్, డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశం
- భారీ వర్షాల పై సమీక్షలో సీఎం చంద్రబాబు
- అధికారులు, మంత్రులకు దిశానిర్దేశం
- ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి
- పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగుతోంది. వీటిపై దృష్టిపెట్టాలి
- వర్షాలు, వరదల కారణంగా తాగునీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది.

**అమరావతి**

భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు శనివారం అధికారులు, మంత్రులతో సమీక్షించారు. ఓర్వకల్లు పర్యటన రద్దు చేసుకుని వర్షాలపై ఎప్పటికప్పుడు సీఎం సమీక్ష చేస్తున్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చు. ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగుతోంది. వీటిపై దృష్టిపెట్టాలి. వర్షాలు, వరదల కారణంగా తాగునీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. కలుషిత ఆహారం ఘటనలకు గల కారణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. సీజనల్ వ్యాధుల తీవ్రత దృష్ట్యా మరింత సమర్థవంతంగా పనిచేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశం. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దు. ఈ విషయంలో కఠినం గా ఉండాలి. వాట్సాప్ గ్రూప్ ల ద్వారా వివిధ శాఖల అధికారులు నిత్యం సంప్రదింపులు - మిగతా3లో



## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- భారీ వర్షాల నేపథ్యంలో పలు సూచనలు చేసిన నారా లోకేశ్
- అలర్ట్ మెసేజ్ లు గమనిస్తూ తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్న లోకేశ్
- వరద ప్రభావిత ప్రాంతాల్లో బయటకు రాకపోవడమే మంచిదని సూచన

**విజయవాడ**

ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు మంత్రి నారా లోకేశ్ పలు సూచనలు చేశారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం, విపత్తు నిర్వహణ శాఖ అలెర్ట్ మెసేజ్‌లు గమనిస్తూ తగిన - మిగతా3లో

## ఏపీలో దంచికొట్టుడే




- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు బయటకు రాలేకపోతున్నారు.
- మరోవైపు రహదారులన్నీ జలమయం అయ్యాయి
- ఈ క్రమంలో మరో రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం
- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పడినం వాయుగుండంగా మారింది

## తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలి

బొత్స సత్యనారాయణ షాకింగ్ కామెంట్స్

# వైసీపీలో సంక్షోభం



- విదేశాలకు జగన్..
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైసీపీని సెప్టెంబర్ సంక్షోభం కలవర పెడుతోందట
- వరుసగా పార్టీకి సీనియర్ నేతలు గుడ్ బై చెప్పేస్తున్నారు
- వైసీపీ అధినేత జగన్ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు
- ఇంతకాలం జగన్‌ను నెత్తిన పెట్టుకున్న నాయకులే ప్రస్తుతం తిరుగుబాటు చేయడం వైసీపీ శ్రేణులను తెగ ఇబ్బంది పెడుతోందట.

**విజయవాడ**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఆగష్టు సంక్షోభం ఎంతో ఫేమస్. తెలుగుదేశం పార్టీలో రెండు సార్లు ఆగష్టులోనే రాజకీయ సంక్షోభం తలెత్తింది. దీంతో ఆగష్టు సంక్షోభం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైసీపీని సెప్టెంబర్ సంక్షోభం కలవర పెడుతోందట. వరుసగా పార్టీకి సీనియర్ నేతలు గుడ్ బై చెప్పేస్తున్నారు. - మిగతా3లో

# జగన్ బాటలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు



- రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు, ఆసుపత్రులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు తొలగించడాన్ని.. కాంగ్రెస్ పార్టీ ప్రతీకార చర్యగా భావిస్తోంది
- ఎన్టీఆర్ అయినా వైఎస్సార్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన వాళ్లే
- పాలనలో తమదైన ముద్ర వేసిన వాళ్లే

**విజయవాడ**

వైద్య, విద్యా సంస్థలకు ఎన్టీఆర్ పేరు తొలగించి మాజీ సీఎం జగన్ ఆనాడు పెద్ద తప్పు చేస్తే.. ఇప్పుడు అదే బాటలో నడుస్తున్నారు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు, ఆసుపత్రులకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేరు తొలగించడాన్ని.. కాంగ్రెస్ పార్టీ ప్రతీకార చర్యగా భావిస్తోందన్నారు. ఎన్టీఆర్ అయినా వైఎస్సార్ అయినా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి - మిగతా3లో

## కొండచరియలు విరిగిపడి నలుగురి మృతి

- రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు
- విజయవాడలో భారీ వర్షాలు
- మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడి నలుగురి మృతి
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు



# అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

జరుపుకుని సమన్వయంతో పనిచేయాలి. తద్వారా ప్రజలకు సత్వర సాయం అందుతుంది. క్రైసిస్ మేనేజ్మెంట్ విషయంలో డ్రోన్లు వంటి టెక్నాలజీని విరివిగా వాడండి. డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వర్షాలపై సమాచారం ఇవ్వాలి. భారీ వర్షాలు, వరదలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు అలెర్ట్ మెసేజ్ లు పంపాలి. విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం తమకు ఆదుకుంటుంది అనే నమ్మకం వారికి కల్పించేలా అధికారుల, ప్రజా ప్రజాప్రతినిధుల స్పందన ఉండాలని సూచించారు.

**మరో 3 రోజులు వాన**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు దంచి కొడుతున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షం కురుస్తోంది. వర్ష ప్రభావంతో జనం ఇళ్లలోనే ఉండిపోయారు. కొన్ని చోట్ల బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. వర్షాలపై మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. 'మరో మూడు రోజులు వర్షం ప్రభావం ఉండనుంది. అప్రమత్తంగా ఉండాలని యంత్రాంగాన్ని ఆదేశించా. భారీ వర్షాలు, వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించొచ్చు. ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది. పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి అని' అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం**

'వర్షాలు, వరదల వల్ల తాగునీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. అల్లూరి జిల్లాలో కలుషిత ఆహారం ఘటన జరిగింది. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలి. కలుషిత ఆహారం ఘటనకు గల కారణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. సీజనల్ వ్యాధుల తీవ్రత



దృష్ట్యా మరింత సమర్థవంతంగా పనిచేయాలని వైద్య శాఖ అధికారులకు ఆదేశించా. ఏజెన్సీలో జ్వరాల బారిన పడిన గిరిజనులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించవద్దు. వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వివిధ శాఖల అధికారులు నిత్యం సంప్రదింపులు జరుపుకుని సమన్వయంతో పనిచేయాలి. క్రైసిస్ మేనేజ్మెంట్ విషయంలో డ్రోన్లు వంటి టెక్నాలజీ వాడండి. డిజాస్టర్ మేనెజ్‌మెంట్ శాఖ ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వర్షాలపై సమాచారం ఇవ్వాలి. భారీ వర్షాలు, వరదలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు అలెర్ట్ మెసేజ్ పంపించాలి. విపత్తు వచ్చిన సమయంలో ప్రభుత్వం తమకు ఆదుకుంటుందనే నమ్మకం వారికి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను నిరంతరం మానిటర్ చేయాలి. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు విడుదల కోసం ఆదేశాలు ఇచ్చా. ప్రాజెక్టుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాం. అధికారులు బాధ్యతగా ఉండాలి అని' సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

**మూడు రోజుల్లో పెన్షన్ల పంపిణీ పూర్తి**

'పెన్షన్ల పంపిణీ విషయంలో సచివాలయ ఉద్యోగులకు వెసులుబాటు ఇచ్చాం. రేపు సెలవు కాబట్టి ముందు రోజే పెన్షన్లు ఇవ్వాలని చూశాం. భారీ వర్షాల వల్ల పెన్షన్ల పంపిణీ సమయం పెంచాం. వచ్చే రెండు మూడు రోజుల్లో సచివాలయ ఉద్యోగులు పెన్షన్ల పంపిణీని పూర్తి చెయ్యవచ్చు. వర్షాలు లేని ప్రాంతాల్లో యధావిధిగా పెన్షన్ల పంపిణీ కొనసాగుతుంది. విజయవాడలో కొండచరియలు విరిగి ఇంటిపై పడిన ఘటన బాధ కలిగించింది. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది అని' సీఎం చంద్రబాబు ప్రకటన చేశారు.

# వైసీపీలో సంక్షోభం

-మొదటిపేజీ తరువాయి

వైసీపీ అధినేత జగన్ తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంతకాలం జగన్‌ను నెత్తిన పెట్టుకున్న నాయకులే ప్రస్తుతం తిరుగుబాటు చేయడం వైసీపీ శ్రేణులను తెగ ఇబ్బంది పెడుతోందట. సీనియర్ నేతలు పార్టీని వీడుతుంటే స్థానిక నాయకత్వం సైతం అయోమయంలో కొట్టుమిట్టాడుతోందనే చర్చ జరుగుతోంది. మరోవైపు పార్టీ అధ్యక్షులు జగన్ సైతం తిరుగుబాటు నాయకుల గురించి ఏమి మాట్లాడకపోవడం, వలసల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో భవిష్యత్తులో పార్టీ మనుగడపై వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. మాజీ మంత్రులు, సిట్టింగ్ ఎంపీలు పార్టీని వీడుతుండగా.. కరుడుగట్టిన వైసీపీ నాయకులుగా పేరొందిన వ్యక్తులు పార్టీలో కీలక నేతలపై బహిరంగ విమర్శలు చేయడం తీవ్ర కలకలం రేపుతోంది.

**విదేశాలకు జగన్..**

వైసీపీలో ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే సెప్టెంబర్ సంక్షోభం ఖాయంగానే కనిపిస్తోందనే అంతర్గత చర్చ పార్టీలో జరుగుతుందట. ఇప్పటికే ఇద్దరు రాజ్యసభ సభ్యులు వైసీపీని వీడగా..తాజాగా ఇద్దరు ఎమ్మెల్సీలు షాక్ ఇచ్చారు. మరికొంతమంది రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు సమయం కోసం వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ మారాలనే ఆలోచనతో ఉన్న వారిని కొందరు నేతలు బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నా.. ఫలితం కనిపించడం లేదట. మరోవైపు వైసీపీ అధినేత జగన్ సెప్టెంబర్3వ తేదీన విదేశాలకు వెళ్లనున్నారు. 20 రోజులకు పైగా ఆయన యూకేలో ఉంటారు. జగన్ విదేశీ పర్యటన సమయంలోనే పార్టీ మారేందుకు రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు రంగం సిద్ధం చేసుకుంటున్నారన్న టాక్ వినిపిస్తోంది. వైసీపీలో గత కొద్దిరోజులుగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నా.. అధినేత నోరు మెదకపోవడంపై పార్టీ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. సెప్టెంబర్‌లో కేవలం పార్టీ ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు పార్టీ మారతారా.. లేదంటే వైసీపీలో చీలిక తెస్తారా అనే చర్చ జోరుగా సాగుతోంది. జగన్ నిర్ణయాలు, వ్యవహారశైలి నచ్చని నాయకులంతా కలిసి వైసీపీలో చీలక తేచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంటే.. ఇదంత ఈజీ కాదనే చర్చ మరోవైపు సాగుతోంది.

**సంక్షోభం తప్పదా..!**

సార్వత్రిక ఎన్నికల తర్వాత వైసీపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే సొంత నేతలకే మింగుడుపడటం లేదట. ఐదేళ్లపాటు జగన్ వెంట నడిచిన నాయకులు అధికారం పోయిన తరువాత జగన్‌పై విమర్శలు మొదలుపెట్టారు. జగన్ అసలు స్వరూపాన్ని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీని, అధినేత జగన్‌ను విపరీతంగా అభిమానించిన వారు సైతం ప్రస్తుతం జగన్ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్న విషయం స్పష్టమవుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఉన్నంతకాలం ఆ పార్టీని వైసీపీ ఎదుర్కొనే అవకాశాలు తక్కువనే చర్చ నడుస్తోంది. తమ పరిపాలనతో ఓవైపు కూటమి ప్రజల మద్దతు కూడగట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. వైసీపీ రోజురోజుకు బలహీనపడుతోంది. ఈక్రమంలో రాబోయే రోజుల్లో ఏపీలో పొలిటికల్ స్పేస్ ఉంటుందనే అంచనాతో వైసీపీలో కొందరు నేతలు తిరుగుబాటు చేసేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# అమ్మో... జగనన్న కాలనీలు...

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లాలో సగానికిపైగా జగనన్న కాలనీలు నివాసయోగ్యంగా లేక ఖాళీగా ఉండిపోయాయి. ఊరికి దూరంగా కట్టిన ఈ ఇళ్లలో చేరేందుకు లబ్ధిదారులు విముఖత చూపుతున్నారు. 'నవ రత్నాలు-అందరికీ ఇళ్లు' పేరుతో వైఎస్ఆర్ జగనన్న ఇళ్ల పథకానికి 2021లో శ్రీకారం చుట్టింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల నిర్మాణం చేపట్టింది. రెండు దశల్లో ప్రారంభించిన ఈ పథకంలో భాగంగా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లులేని పేదల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. అర్హులైనవారిని గుర్తించి జాబితాలు రూపొందించారు. ఆ మేరకు ఎక్కడ ఎంత మందికి ఇళ్లు ఇవ్వాలో గుర్తించి ఆ మేరకు ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి లే అవుట్లు అభివృద్ధి చేశారు. పట్టణ, నగర ప్రాంతాల లబ్ధిదారు లకు ఒకటింపావు సెంటు, గ్రామీణ లబ్ధిదారులకు సెంటు చొప్పున స్థలాలు కేటాయించి లే అవుట్లు వేశారు. ఒక్కో ఇంటికి ప్రభుత్వ సబ్సిడీ రూ.1.80 లక్షలు ఇవ్వగా, నిర్మాణానికి అయ్యే మిగతా మొత్తాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వమే రుణాలు ఇప్పించే ఏర్పాటు చేసింది. ఆ మేరకు కేటాయించిన ప్లాట్లలో లబ్దిదారులను పెట్టి జియోట్యాగ్ కూడా చేయించి, దస్తావేజులు కూడా ఇచ్చారు. లబ్ధిదారుడి వెసులుబాటును బట్టి ప్రభుత్వమే నిర్మించిఇవ్వడం లేదా లబ్ధి దారులే సొంతంగా నిర్మించుకునే అవకాశంఇచ్చింది. ఆ మేరకు శ్రీకాకుళం జిల్లాలో 790 లే అవుట్లలో 33,285 ఇళ్లు మంజూరు చేశారు. వీటిలో 708 లే అవుట్లలోనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అయితే వీటిలోనూ చాలావరకు అసంపూర్తిగానే ఉన్నాయి. 8846 ఇళ్లు మాత్రమే ఇప్పటివరకు పూర్తి అయ్యాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయిజగనన్న కాలనీల్లో చాలా వాటిలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమైనా పూర్తి అయిన వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పిం చకపోవడం వల్ల లబ్ధిదారులుఆసక్తి చూపడంలేదు. జనావాసాలకు దూరంగా కొండలు, గుట్టల సమీపంలో లే అవుట్లు వేయడం వల్ల తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వంటి సౌకర్యాలన్నింటినీ కొత్తగా కల్పించాల్సిన పరిస్థితి. కానీ అధికారులు ఆ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయడంలో విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలా కాలనీల్లో చిన్నపాటి వర్షా లకే నీటితో నిండిపోయి, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఎక్కడో దూరప్రాంతాల నుంచి విద్యుత్ లైన్లు పొడిగించి కాలనీలకు కరెంటు ఇవ్వడం అనేక సమస్యలతో కూడుకున్నది కావడంతో చాలా కాలనీల్లో మెయిన్ లైన్లు వేయడంలోనే జాప్యం జరుగుతోంది. అవి పూర్తి అయితే తప్ప ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చే అవ కాశం ఉండదు. అలాగే రోడ్లు, కాలువల నిర్మా ణాలు నత్తనడకన సాగుతున్నాయి.లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో 114 ఇళ్లతో కాలనీ ఏర్పాటు చేయగా ఇప్పటికీ అక్కడ 40 ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. వర్షం పడితే కాలనీ చెరువులా మారిపోతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. నరసన్నపేట మండలం ఉర్లాంలో పంట పొలాలకు వెళ్లే గోర్జి మార్గంలో ఆక్రమణలు తొలగించి లే అవుట్ వేశారు. అక్కడ 55 మందికి ఇళ్లు మంజూరు కాగా 45 మంది నిర్మాణాలు పూర్తి చేసి నివాసం ఉంటున్నారు. అయితే రహదారిని అభివృద్ధి చేయకపోవడం, మురుగు కాలువలు నిర్మించకపోవడంతో వర్షాలు పడినప్పుడు నానా అవస్థలు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం పాత్రుని వలసలో 200 ఇళ్లతో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 15 కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. ఈ కాలనీకి కూడా కాలువలు, రోడ్లు లేవు. శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలస జగనన్న కాలనీలో 1780 మందికి ఇళ్లు కేటాయించగా కేవలం వంద కుటుంబాలే నివాసం ఉంటున్నాయి. మరో వంద కుటుంబాలు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలకు సిద్ధమైనా వర్షాలకు కాలనీ అంతా జలమయం కావడంతో వెనుకంజ వేశారు. దూరాభారంతో అమ్మకాలులబ్ధిదారులను మరో కీలక సమస్య ఇబ్బందిపెడుతోంది. జిల్లాలోని మెజారిటీ కాలనీలను కొండలు, గుట్టలు, లోతట్టు ప్రాంతాల్లో కాలనీ లేఅవుట్లు వేశారు. దాదాపు అవన్నీ జనావాసాలకు, ఊళ్లకు దూరంగా ఉన్నాయి. అదే సమయంలోఇళ్లు మంజూరైన వారిలో అధికశాతం పేదవర్గాలకు చెందినవారే. ఊళ్లలో చిన్నాచితకాపనులు చేసుకుని పొట్టపోసుకునేవారే. ఇప్పుడువారందరూ ఊరికి దూరంగా ప్రభుత్వం ఇచ్చినఇళ్ల లోకి వెళితే ఉపాధి కోల్పోయే ప్రమాదముంది. ఉపాధి కోసం రోజూ ఆ కాలనీల నుంచి ఊళ్ల లోకి రావాలంటే దూరాభారం, ఖర్చులతోకూడుకున్నది కావడంతో ఉపాధి వదులుకుని ఆఇళ్లలో చేరేందుకు చాలామంది లబ్ధిదారులు ఇష్టపడటం లేదు. అదే సమయంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నిర్దేశించి యూనిట్ కాస్ట్ ఏమాత్రం సరిపోవడంలేదు. అలాగే సబ్సిడీ పోనుమిగతా మొత్తాన్ని నెలవారీ వాయిదాల్లో చెల్లించడం కూడా భారమేనని లబ్ధిదారులు భావిస్తున్నారు. చాలామంది జగనన్న ఇళ్లను అమ్మేసుకుంటున్నారు. సగం నిర్మించి వదిలేసినఇళ్లను, తమకు కేటాయించిన స్థలాలను బేరం పెట్టి అమ్మేస్తున్నారు.

## కొండచరియలు విరిగిపడి నలుగురి మృతి...

విజయవాడలోని మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మేఘన, లాలు, బోలెం లక్ష్మి, అన్నపూర్ణ అనే వ్యక్తులు మరణించారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. విజయవాడలో గత రెండ్రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దాంతో మొగల్రాజపురం సున్నపుబట్టి సెంటర్ లో ఈ ఉదయం కొండచరియలు విరిగి ఇళ్లపై పడ్డాయి. కాగా, సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## జగన్ బాటలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

పాటుపడిన వాళ్లే అని చెప్పుకొచ్చారు. పాలనలో తమదైన ముద్ర వేసిన వాళ్లే అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇద్దరిని చూడాలి తప్పితే.. నీచ రాజకీయాలు ఆపాదించడం సమంజసం కాదన్నారు. వైఎస్సార్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్మెంట్, రుణమాఫీ, ఉచిత కరెంట్,పెన్షన్లు ఇలా ప్రతి పథకం దేశానికే ఆదర్శమన్నారు. వైఎస్సార్ ఏదో ఒక్క పార్టీకి సొంతం కాదని.. తెలుగు వారి ఆస్తి... తెలుగు వారి గుండెల్లో ఆయన స్థానం ఈనాటికీ పదిలమన్నారు. వైసీపీ మీద ఉన్న కోపాన్ని వైఎస్సార్ మీద రుద్దడం సరికాదన్నారు. వైసీపీలో వైఎస్సార్ లేరని... అది ఎన్నటికైనా వైవీ, సజ్జల, సాయి రెడ్డి పార్టీనే అంటూ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు బయటకు రాకుండా ఉండటమే మంచిదని పేర్కొన్నారు. కొండ చరియలు విరిగిపడే, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికార యంత్రాంగం సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు సహాయక చర్యలకు తమ పూర్తి సహకారం అందించాలని సూచించారు. విపత్తుల కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందనే భరోసా కల్పించాలని స్పష్టం చేశారు.

## ఏపీలో దంచికొట్టుడే..



ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. మరోవైపు రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఈ క్రమంలో మరో రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పడినం వాయుగుండంగా మారిందని విశాఖపట్టణంలోని తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. కళింగపట్నం దగ్గర అర్ధరాత్రి తీరం దాటే ఆవకాశం ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం కళింగ పట్నంకి దక్షిణ ఆగ్నేయంగా 80, విశాఖకు తూర్పున 120కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీ కృతమై ఉందని పేర్కొంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసింది.

**రెడ్ అలర్ట్..**

ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలతో పాటు కృష్ణా,గుంటూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అకస్మాత్తుగా వరదలు ముంచెత్తే అవకాశం ఉందని హెచ్చరించింది. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ప్రధాన పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యాయి. మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని హెచ్చరించింది.

**ఇంద్రకీలాద్రిపై..**

విజయవాడలో భారీగా కురుస్తున్న వర్షాలకు ఇంద్రకీలాద్రిపై కొండ చరియలు విరిగిపడ్డాయి. కొండమైన సమాచారా కేంద్రాన్ని పునర్ నిర్మించేందుకు అక్కడి నుంచి మూడు రోజుల క్రితమే తొలగించారు. ఆ ప్రదేశంలో కొడం చరియలు విరిగిపడ్డాయి.


%జష్ట్రుఅనతీఖుఏ్ముఎబ%: సీఎస్, డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశం

**ఏలూరు జిల్లాలో..**

ఏలూరు జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జంగారెడ్డిగూడెంలో భారీ వృక్షం నేలకొరిగింది. ఈ చెట్టు పడిపోవడంతో విద్యుత్తు, కేబుల్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో చెట్టును తొలగించేందుకు చర్యలు చేపట్టారు. విద్యుత్తు, ఇంటర్నెట్ సేవలను త్వరితగతిన పునరుద్దరించేందుకు సంబంధిత అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలి..

**విశాఖపట్నం:** కలుషిత ఆహారం తిని, పిల్లలు, అస్వస్థతకు గురవుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. రెండు నెలల్లో పది ఘటనలు జరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. సంబంధిత అధికారుల మీద చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పిల్లల విషయంలో సరైన ప్రాధాన్యత కల్పించడం లేదని మండిపడ్డారు. ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినులు సీసీ కెమెరాలు పెట్టారని, ఆరోపిస్తుంటే దీనిపైన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. తప్పు చేస్తే ఎవరినైనా శిక్షించాలి.. పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇంగ్లీష్ మీడియం ప్రాధాన్యం ఇచ్చామని.. తెలుగు మీడియం తీసివేయలేదని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అమ్మఒడి పైసలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో నాడు - నేడులో అనేక పనులు చేపట్టామని తెలిపారు. మిగిలిన పనులు కూడా ఈ ప్రభుత్వం చేయాలని కోరారు. విద్య మీద ఖర్చుపెట్టి ప్రతి పైసా కూడా రేపు భవిష్యత్తు కోసమేనని చెప్పారు. ఫార్మా క్షతగాత్రులకు, పార్టీ తరపున, ప్రకటించిన పరిహారం రెండు రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల అస్వస్థతపై కఠినమైన చర్యలు తీసుకొని, ఒక ఎస్ఓపీని అమలు చేయాలని ప్రభుత్వానికి లేఖ రాస్తామని బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పోలీస్ సంక్షేమానికి పెద్ద పీట

## పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యమే ముఖ్యం

## పోలీస్ వెల్ఫేర్ క్లినిక్‌లో ఈసీజీ మిషన్‌ను ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 31)**

పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ వెల్ఫేర్ క్లినిక్ లో శనివారం కొత్త ఈసీజీ మిషన్ ను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఏర్పాటు చేశారు. శనివారం క్లీనిక్‌లో రిసెప్షన్ కౌంటర్, ఫస్ట్ ఎయిడ్ కిట్, డాక్టర్ రూమ్, ఇన్వార్డ్ పేషెంట్ రూమ్, డ్రగ్స్ సబ్ స్టోర్ రూమ్, ఇతర గదులను పరిశీలించారు. క్లీనిక్ డాక్టర్లతో ఎస్పీ మాట్లాడి వారికి పలు సూచనలు మరియు సలహాలు అందచేసినారు. సిబ్బంది యొక్క హెల్త్ ప్రొఫైల్ ను ఐప్యాడ్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు నిరంతరం పని బత్తిడిలో పడి ఆరోగ్యంపై శ్రద్ధ చూపటం లేదని, అందరూ తరచూ వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే సక్రమంగా విధులు నిర్వహించవచ్చన్నారు. నిత్యం విధినిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నామని, పోలీస్ కుటుంబాలకు, సిబ్బందికి మెరుగైన, ఉచిత వైద్యం అందించాలనే సదుద్దేశ్యంతో ఈసీజీ మిషన్ ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏ ఎస్పీ అశోక్ బాబు, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, సీతారామరెడ్డి, ఎఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

## విద్యుత్ శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ కేవీజీ సత్యనారాయణ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

వర్షాకాలంలో ప్రజలు విద్యుత్ వాడే క్రమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల విద్యుత్ ప్రమాదాల నుంచి సురక్షితులు అవుతారు. అన్ని వర్షాలు భారీ గాలులు వీస్తున్న సందర్భంగా విద్యుత్ శాఖ సూపరింటిండెంట్ ఇంజనీర్ కేవీజీ సత్యనారాయణ జిల్లా విద్యుత్ సిబ్బందిని అప్రమత్తం చేసారు. వచ్చే 4 రోజుల పాటు సిబ్బంది ఎవరికి సెలవలు లేవన్నారు. అందరూ వారి వారి ప్రధాన కార్యాలయంలోనే ప్రజలకు అందుబాటు లో ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. అలాగే

4

# నెల్లూరు రూరల్‌లో వైసీపీ ఖాళీ

## 13 మంది కార్పొరేటర్ల చేరికకు రంగం సిద్ధం

## ముగ్గురు కార్పోరేటర్లకు మాత్రం నో ఎంట్రీ

## తమను కూడా చేర్చుకోవాలని

## ముగ్గురిలో ఇద్దరు కార్పొరేటర్లు ప్రాధేయ పడుతున్న వైనం





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నూతన చేరికలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం మొత్తం 26 మంది కార్పొరేటర్ లు ఉండగా ఇప్పటికే కోటంరెడ్డి సోదరుల వెంట 9 మంది కార్పొరేటర్ లు ఉన్నారు. మరో 13 మంది కార్పొరేటర్లు కోటంరెడ్డి సోదరులను కలిసి తమ పార్టీలో చేరేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతో వారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ విశాల భవిష్యత్తు నేపథ్యంలో నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నూతన చేరికలకు అంగీకారం తెలిపారు. మరోవైపు మంత్రి నారాయణ సామర్థ్యంలో నెల్లూరు నగరంలో మరో పదహారు మంది వైసీపీ కార్పొరేటర్లు త్వరలోనే టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు. నెల్లూరు రూరల్‌కు సంబంధించి మిగిలి ఉన్న మరో ముగ్గురు కార్పోరేటర్లకు సంబంధించి కోటంరెడ్డి సోదరులు ఇప్పటివరకు అంగీకారం తెలపలేదు. ఈ ముగ్గురిలో కూడా ఇద్దరు కార్పొరేటర్ లు కోటంరెడ్డి సోదరులకు ఫోన్లు చేసి తమను టిడిపిలో చేర్చుకోవాలని ప్రాధేయపడుతున్నారు. గత ఎన్నికలకు ముందు కొన్ని తప్పులు చేసామని వాటిని మన్నించాలని కోరుతున్నారు.

(తరువాయి 4లో...)

4

# ఒక రోజు ముందుగానే పింఛన్‌లు పంపిణీ

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 31)**

సామాజిక భద్రత, భరోసా లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే ఈ రోజు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పెన్షన్లు అందిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ఉదయం యర్రగొండపాలెం నియోజక వర్గం, పెద్దారవీడు మండలం, దేవరాజుగట్టు గ్రామంలో జోరుగా వర్షం కురుస్తున్నా పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుతో కలసి పింఛన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానం మేరకు ఇంతకుముందు 3,000 రూపాయలు ఉన్న పెన్షన్ ని 4,000 రూపాయలకు పెంచడం, మూడు నెలల బకాయిలు కలిపి మొత్తం 7,000 రూపాయల పెన్షన్ జులై మాసంలోనే ఇవ్వడం జరిగిందన్నారు.దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు ఇస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంతో,అభివృద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఒక రోజు ముందుగానే పెన్షన్లు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచామని,అనంతరం 2 వేల రూపాయలు చేశామన్నారు.గత ప్రభుత్వం పెన్షన్ ను 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం 3 వేల రూపాయల పెన్షన్ ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి,ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మార్చి ,ఏప్రిల్, మే నెలలకు సంబంధించి మూడునెలల పెంచిన పెన్షన్ 3 వేల రూపాయలతో కలిపి 7 వేల రూపాయలను జులై,1వ తేదీనే అందించడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న



(తరువాయి 4లో...)

# అత్యవసరమైతేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలి



## విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలి

## వర్షాలపై విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

## బాపట్ల జిల్లాలో పరిస్థితి పై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 31)**

ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ప్రమాదాల నివారణపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని కోరారు. విద్యుత్ తీగలు తెగిపడినా, కిందకు జారిన వెంటనే సమీప అధికారులకు సమాచారం అందించాలని, తాకడం, పక్కకు నెట్టడం లాంటి పనులు చేయవద్దని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపైనా అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. భారీ వర్షాలు, తుఫానుల సమయంలో విద్యుత్ శాఖ అధికారులపైనే ఉన్నత బాధ్యత ఉంటుందని, దానికి అనుగుణంగా పని చేయాలని అన్నారు. సీఎంతో టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి (తరువాయి 4లో...)

# ఒక రోజు ముందుగానే పింఛన్‌లు పంపిణీ












వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడమైనదన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అమలుచేస్తూ ఉద్యోగావకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రాల ప్రాజెక్టు తుంగభద్ర గేటు కొట్టుకు పోతే ముఖ్యమంత్రి గారు ప్రత్యేక కొరవ తీసుకొని నీరు వృధాగా పోకుండా గేట్లు అమర్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు రైతుల ప్రయోజనాల కోసం పాటు పడుతున్న వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి అన్నారు. విధానాలు సమీక్షించుకుని సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు మంత్రి అన్నారు. రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో మొత్తం 2 లక్షల 91 వేల 534 మందికి ఈ రోజు 199 కోట్ల రూపాయలు పింఛన్ కింద ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. యర్రగొండపాలెం నియోజక వర్గంలో 36,581 మందికి 25 కోట్ల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్లు అందచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సబ్ కలెక్టర్, డి ఎల్‌డిపిఓ సాయికుమార్, ఎంపీడీవో రాజ్ కుమార్ నాయక్, ఎమ్మార్వో సైలంధర్ కుమార్, ఏ ఎస్ డబ్ల్యూ, అరుణ కుమారి, గ్రామ సర్పంచి మెట్టు లక్ష్మీ, ఎంపీటీసీ వెంకటరమణమ్మ, మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, సర్పంచులు రామకృష్ణారెడ్డి, ఆకుముల శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి జండా రవి, ఐ టి డి పి జిల్లా అధ్యక్షులు నక్క శ్రీను, మండల ఉపాధ్యక్షులు ఎల్లయ్య, పౌల్రాజు, నాయకులు కొండారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను అప్రమత్తం చేయాలి

### అధికారులకు ఎమ్మెల్యే జనార్దన్ సూచన





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

అకాల వర్షాలతో ఒంగోలు నగరంలో డ్రైనేజీలు ఉధృతంగా మారాయని, ప్రజలను అప్రమత్తం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కారణంగా ఒంగోలు నగరంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల పర్యటించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ అకాల వర్షాలతో ఒంగోలు నగరంలో డ్రైనేజీలు ఉధృతంగా మారాయి. ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని అన్ని అధికారులను కోరడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులను, టీడీపీ నాయకులను ఆదేశించారు. ఈ మేరకు ఒంగోలు నగరంలో అవసరం మేరకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయని ప్రజలకు తెలియజేసారు. కూటమి నాయకులతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది అప్రమత్తంగా ఉండి వరద బాధితులకు విస్తృతంగా సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ , ఒంగోలు మేయర్ సుజాత, కమీషనర్ కె.వెంకటేశ్వరావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులకు, గృహిణులకు, ప్రజలకు ఈ క్రింది సూచనలు పాటించమని ఒక పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. వర్షాలు, గాలులు ఎక్కువగా వస్తున్నప్పుడు లేదా నీటి నిలువ ఎక్కువగా ఉన్న చోట కరెంటు స్తంభాలను తాకరాదన్నారు. రైతులందరూ వారి విద్యుత్ మోటార్ల దగ్గర జాగ్రత్తగా వుండవలసిందిగా కోరుతున్నాము ముఖ్యంగా స్టార్టర్లు వాడేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజలు ఎవరు వర్షం, గాలులు వచ్చే సమయంలో కరెంటు తీగల క్రింద గాని కరెంటు స్థంబాలు దగ్గర గాని నిలబడి ఉండరాదన్నారు. ఎక్కడైనా కరెంటు లైన్లు తెగి పడిన ,స్తంభాలు విరిగి పడిన వెంటనే 1912 కి ఫోన్ చేసి తెలపాలని , సంబంధిత లైను మెన్‌కి గాని సంబంధిత సబ్ స్టేషన్ కి గాని క్రింద తెలిపిన కంట్రోల్ రూమ్ కి గాని వెంటనే తెలియ పరచవలెను అని కోరారు. తడి చేతులతో గృహోపకరణాలను వాడరాదని కోరారు. గృహిణులు అందరూ తడి బట్టలను ముఖ్యంగా సిల్క్ వస్తువులు జీవైర్ మీద వేయకుండా ఉండాలని అభ్యర్థించారు. భారీ వర్షాలు కారణంగా ఏర్పడు ఎటువంటి విద్యుత్ సమస్యల పైన మీ దగ్గర లోని సబ్ స్టేషన్‌కు గాని కంట్రోల్ రూమ్ 1912కి, 9440811749, 08592-233248, కందుకూరు-9491065264, ఒంగోలు-6281706719, కనిగిరి-6281711480, దర్శి 9491065264, మార్కాపురం-9951268852కు తెలియజేయాలన్నారు.

## అత్యవసరమైతేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలి

బాపట్ల జిల్లాలో పరిస్థితిని వివరించారు. సీఎం చేసిన పలు సూచనలతో బాపట్ల జిల్లా కలెక్టర్‌ను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలను తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాపట్ల జిల్లాలో జరుగుతున్న పెన్షన్ల పంపిణీపైనా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో సచివాలయ ఉద్యోగులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, వచ్చే రెండు మూడు రోజుల్లో సచివాలయ ఉద్యోగులు పింఛన్ల పంపిణీ పూర్తి చేయవచ్చన్నారు.

## పోలీస్ సంక్షేమానికి పెద్ద







## నెల్లూరు రూరల్‌లో వైసీపీ ఖాళి

ఆదివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ముగ్గురు కార్పొరేటర్లు అశోక్ నాయుడు, పేనేటి సుధాకర్, రియాజ్ సతీమణి ఫామిదా తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. టిడిపిలో నూతన చేరికల అనంతరం నెల్లూరు నగర కార్పొరేషన్ వైసీపీ పూర్తిగా ఖాళీ కానుంది.

## తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం నిరాకరణ

### 12 ఏళ్ళ తర్వాత అన్నకు ఉద్యోగం ఇప్పించిన దళిత నేత నీలం నాగేంద్ర

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**



ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన నావూరి రామకృష్ణ మరణానంతరం, రామకృష్ణ సోదరుడు ఏడుకొండలుకు కారుణ్య నియామకం క్రింద దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఉద్యోగం ఇప్పించారు. మరిపూడి మండలం చిమట గ్రామానికి చెందిన ఎస్సీ మాల కులస్తులు నావూరి అంజమ్మ - వెంకటస్వామి దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడైన నావూరి రామకృష్ణ పుట్టుకతో మూగ. వెంకటస్వామి కుటుంబం చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెంలో స్థిరపడింది. రామకృష్ణకు జిల్లా సహకార శాఖలో టైపిస్టుగా ఓపెన్ కాంపిటీషన్లో ఉద్యోగం వచ్చింది. రామకృష్ణ ఒంగోలులో ఉద్యోగం చేస్తూ రోజూ మర్రిచెట్లపాలెంలోని ఇంటికి వచ్చేవాడు. 12 సంవత్సరాల క్రితం మర్రిచెట్లపాలెంలో బహిర్భూమికి వెళ్లిన రామకృష్ణ కాలుజారి గ్రానైట్ క్వారీ గుంతల్లో పడి, సాయం కోసం అరవ లేక, ఒడ్డుకు లాగేందుకు ఎవరూ రాక, నీళ్ళలో మునిగిపోయి మరణించాడు. రామకృష్ణ మరణంతో కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాల్సి ఉంది. అయితే రామకృష్ణ తల్లిదండ్రులు వయసులో పెద్దవారు కావడం, తమకు ఉద్యోగం వద్దని తమ పెద్ద కుమారుడు ఏడుకొండలకు ఉద్యోగం ఇప్పించాలని కోరారు. కానీ ఏడుకొండలకు ఉద్యోగం ఇచ్చేందుకు కో-ఆపరేటివ్ అధికారులు నిరాకరించారు. అన్న మరణిస్తే తమ్ముడికి ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ ఉన్నాయని, తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ లేవని 12 సంవత్సరాల పాటు కో-ఆపరేటివ్ శాఖ చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన వెంకటస్వామికి సహకార శాఖ అధికారులు సమాధానం చెబుతూ వచ్చారు. ఉద్యోగం ఇచ్చేందుకు రూల్స్ లేవని రెండుసార్లు అధికారులు ఎండార్స్మెంట్ కూడా ఇచ్చారు. కో-ఆపరేటివ్ అధికారి రాజశేఖర్ కూడా ఉద్యోగం రాదని తేల్చేశారు. ఈ దశలో వెంకటస్వామి కుటుంబం తమ బంధువైన మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ద్వారా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు గురించి తెలుసుకుని, తమకు న్యాయం చేయాలని నాగేంద్రను కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే కారుణ్య నియామకం కింద ఉద్యోగాలను ఇచ్చే ప్రభుత్వ జీఓలను అధ్యయనం చేసిన నీలం నాగేంద్రరావు తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇవ్వవచ్చు అని పేర్కొన్న జీఓను రిఫరెన్స్‌గా చూపి, వెంకటస్వామి కుటుంబ సభ్యులతో మరొకసారి దరఖాస్తు చేయించారు.

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడారు. రూల్స్ లేవనే పేరుతో తమ మధ్య పని చేసి, ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగస్తుడి కుటుంబం పట్ల కనీస జాలి, దయ లేకుండా, కారుణ్య నియామకం ఇచ్చేందుకు నెగటివ్ మైండ్ సెట్ తో ఫైళ్ళు సర్కులేట్ చేయటాన్ని నాగేంద్ర కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రికార్డులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ దళిత నేత నీలం నాగేంద్ర అభిప్రాయంతో ఏకీభవించారు. వెంటనే కారుణ్య నియామకం కింద నావూరి రామకృష్ణ సోదరుడు ఏడుకొండలకు కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్ లోనే ఉద్యోగం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు అన్న మరణిస్తే తమ్ముడికి ఉద్యోగాలు ఇచ్చే రూల్స్ ఉన్న ప్రకాశం జిల్లా చరిత్రలో తొలిసారిగా తమ్ముడు మరణిస్తే అన్నకు ఉద్యోగం ఇచ్చిన ఘటన దళిత నేత నీలం నాగేంద్రరావు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వల్ల చరిత్రగా, రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, దళిత నేత నీలం నాగేంద్రరావులకు నావూరి అంజమ్మ, వెంకటస్వామి, ఏడుకొండలులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, ఆగస్టు 31)**

మండలంలోని బత్తలవల్లం గ్రామం భూవివాద సమస్య గురించి తెలిసిన విషయమే గ్రామస్తులు కలిసి సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంని కలిసి వినతిపత్రం అందించి సమస్య గురించి వివరించారు. ఈ భూమిని మాతాత ముత్తాతలు నుంచి మా గ్రామ స్వాధీనంలో ఉన్న ఈభూమిని అటవీశాఖ అధికారులు ఆక్రమించడం సరికాదని ఈ భూమి మీద మాగ్రామస్తులు ఆధారపడి జీవిస్తున్నారని, ఈ భూమిని మేము కాపాడుకుంటూ వస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సానుకూలంగా స్పందించి ఈ భూ వివాద సమస్య గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారం చేసే విధంగా అన్ని విధాల ప్రయత్నిస్తానని త్వరలో గ్రామ ప్రజలను కలిసి గ్రామ ప్రజలకు న్యాయం చేకూరుస్తానని హామీ ఇచ్చారు.



## 23వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు సూచనల మేరకు ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ నందు గల 107వ బూత్‌లోని ఆరవ పాలెం, దండు పాలెం, గానుగపాలెం ఏరియాల నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ అధ్యక్షుడు వలివేటి పవన్ కుమార్, ఒంగోలు పార్లమెంట్ ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి, 23వ డివిజన్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి గోపు వీరాంజనేయులు, 107 బూత్ ఇంచార్జి పబ్బిశెట్టి రాము, వార్డు ఉమెన్ పోలీసు చిరుతోటి దీపిక, వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ ఈమని సాయి గీత పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 31)**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేర పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ శనివారం ఐదవ వార్డులో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సెప్టెంబర్1 సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే ఎడతెరపి లేని వర్షం కురుస్తున్న అవ్వ,తాతలకు పింఛన్ పంపిణీ చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. పిడుగు శ్రీను, నీరు కట్టు రసూల్,ఆవులు నారాయణ, షేక్ చాంద్ బాషా ,సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్‌ల పంపిణీకే ప్రథమ ప్రాధాన్యత

## ముందు రోజే పింఛన్ల పంపిణీ పై పడమటి నాయుడుపల్లి గ్రామస్తుల హర్షం



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 31)
సెప్టెంబర్ 1వ తేదీ సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని పడమటి నాయుడుపల్లి గ్రామంలోని పింఛన్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పడమటి నాయుడుపల్లి గ్రామంలో శనివారం వేకువజామునె స్థానిక సచివాలయ సిబ్బంది పశు సంవర్ధక సహాయకులు ఎస్కే ముజామిల్ లబ్దిదారులకు పింఛన్ల పంచడం లబ్దిదారులకు ప్రభుత్వ పాలనా పట్ల కొంత ఉత్సహన్ని కలిగించింది. ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వితంతువులకు వర్షంలోనూ పింఛన్లు వేకువ జాము నుంచే పంపిణీ చేయడంపై ముజమిళ్ పనితనాన్ని లబ్ధిదారులు అభినందిస్తున్నారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నాయుడుపల్లి పింఛన్ లబ్ధిదారులు వెల్లడించారు.

## మాజీ మంత్రి కాకాణితో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భేటీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)
నెల్లూరు డైకస్ రోడ్డులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డితో పలు అంశాలను చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు.

## డెమో శ్రీనివాసరావుని సన్మానించిన పీహెచ్‌పీ జిల్లా నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో డి.ఎం అండ్ హెచ్.ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో శనివారం బి. శ్రీనివాసరావు డెమోగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకులు శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ శ్రీనివాసరావు నెల్లూరు డి.ఎం.హెచ్.ఓ కార్యాలయం నందు డెమోగా వచ్చిన అప్పటి నుంచి ప్రభుత్వ కుటుంబ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలన్నీ కూడా విజయవంతమయ్యేందుకు మమ్మల్ని భాగస్వామ్యం చేశారని, వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.పి ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, ఆర్ఎంపి గౌస్ బాషా పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 31)
అవ్వ, తాతలకు ప్రతి నెలా ఒకటో తేదీ అందించే పెన్షన్‌ను ఈ నెల 31నే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం అందించి పింఛన్‌ల పంపిణీకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం కనిగిరి, హనుమంతునిపాడు, మున్సిపాల్టీ పరిధిలో పింఛన్‌ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ల పంపిణీ జరుగుతుందన్నారు. అవ్వ, తాతలకు భరోసా కల్పిస్తూ పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం ఓ పండుగ వాతావరణంలా జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. కనిగిరి కాశిరెడ్డి కాలనీలో వృద్ధులకు పింఛన్‌లు పంపిణీ చేసి అనంతరం స్వీట్లు అందజేశారు. కనిగిరి మండలం బడుగులేరు, నందనమారెళ్ళ, హనుమంతునిపాడు మండలం మిట్టపాలెం, గురవాజీపేట పంచాయతీల్లో పింఛన్‌ల పంపిణీలో ఆయన స్వయంగా పాల్గొన్నారు.

**తిరుపతిరావును ఆదర్శంగా తీసుకోవాలి**

గురవాజీపేట పంచాయతీ అభివృద్ధికి తన సొంత నిధులను ఖర్చు చేస్తున్న నాదెళ్ళ తిరుపతిరావును యువత ఆదర్శంగా తీసుకుని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. గురవాజీపేట హైస్కూల్‌లో తిరుపతిరావు సహకారంతో నిర్మించిన ఆర్ఓ ప్లాంటును ఎమ్మెల్యే ఉగ్ర ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి వాటిని పెంచి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. తదుపరి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు టీడీపీ నాయకులు ఎం చెంచిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ రామరాజును సన్మానించిన ఎమ్మెల్యే ఉగ్ర









(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 31)
కనిగిరి ప్రథమ డిఎస్పీ రత్నాకర రామరాజు శనివారం పదవి విరమణ చేశారు. ఆయనను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఘనంగా సత్కరించారు. స్థానిక పవిత్ర ఫంక్షన్‌హాలులో జరిగిన పదవీ విరమణ సభలో ఎమ్మెల్యే ఉగ్ర పాల్గొని మాట్లాడారు. డిఎస్పీగా రత్నాకర రామరాజు కనిగిరి డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వివాదరహితుడిగా కనిగిరి పోలీస్ శాఖలో మంచి గుర్తింపు పొందారు. రామరాజు శేష జీవితం సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సమాజ అభివృద్ధికి రామరాజు సేవలు కొనసాగించాలన్నారు. కార్యక్రమానికి ముందు డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఆర్‌డిఓ జాన్ ఇర్విన్, సిఐలు ఖాజావలి, భీమానాయక్, హాజరత్తయ్య, శివరామకృష్ణారెడ్డి, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌కు రూ.20 వేలు విరాళం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)
గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి పట్టణానికి చెందిన అన్నపూర్ణ హొటల్ యజమానులు, టిడిపి గిద్దలూరు మండలం మాజీ అధ్యక్షులు ఆవులమంద శ్రీనివాసులు, రాయల రామాంజినేయులు కలిసి ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్‌కు తమ వంతు సహకారంగా రూ.20 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిల్లా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో ఎన్టీఆర్ భరోసా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సూచనల మేరకు ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలోని 37వ డివిజన్ నందు గల 88వ బూత్‌లో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఇంచార్జి ఆలా నరసింహారావు, డివిజన్ సీనియర్ నాయకులు మోటుపల్లి వెంకటేశ్వర్ల చౌదరి , బూత్ ఇంచార్జి బెజవాడ మురళీకృష్ణ, 88వ బూత్ జనసేన నాయకుడు రాయని సతీష్ బాబు, టౌన్ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు చప్పిడి ప్రభావతి పాల్గొన్నారు.

## వినాయక విగ్రహ ప్రతిష్ట మండపాల అనుమతులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)
ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండల ప్రజలకు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ఒంగోలు వారి ఉత్తర్వుల మేరకు రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయు వినాయక విగ్రహ ప్రతిష్ట మండపాల పర్మిషన్‌ల కోసం ప్రతిఒక్కరు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే పోలీసుశాఖతో పాటు అన్ని విభాగాల అధికారులు పరిశీలించి, అనుమతులు ఇస్తారన్నారు. కమిటీ వారు పాటించవలసిన నియమ, నిబంధనలను పాటించాలని, వినాయక విగ్రహప్రతిష్ట మండపాలకు కమిటీ సభ్యులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.





తలవలేదు వానా నిన్ను..!!
అయినా మమ్మల్ని కలిసావే..!!
పిలవలేదు వానా నిన్ను..!!
అయినా మమ్మల్ని తడిపేశావే..!!
ఊహించలేదు వానా నిన్ను..!!
అయినా మమ్మల్ని పరవశింప చేశావే..!!
కోరుకోలేదు వానా నిన్ను..!!
అయినా మా పాలిట వరం అయ్యావే..!!
(ఒంగోలు నగరంలో గత పాలకులు చేసిన తప్పిదాలకు డ్రైనేజీలు పొంగి పొర్లి నీరంతా రోడ్ల మీద ప్రవహిస్తుండడంతో ప్రయాణికులు పలు ప్రాంతాల్లో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్న ఫొటోలు షణ్ముఖ వెలుగు స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ కంట పడ్డాయి...
ఆ దృశ్యాలు మీ కోసం...!)

























## నెమలిగుండానికి పోటెత్తిన గుండ్లకమ్మ వరద

### భక్తులకు కనువిందు చేసిన జలపాతం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)

గిద్దలూరు ప్రాంతంలోని సుప్రసిద్ధ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి దేవస్థానం సమీపంలోని నెమలిగుండానికి గుండ్లకమ్మ వరద నీరు పోటెత్తింది. నల్లమలలో కురిసిన భారీ వర్షాలకు గుండ్లకమ్మకు వరదనీరు పోటెత్తడంతో నెమలి గుండంలోకి ఎత్తు నుంచి జాలువారుతున్న గుండ్లకమ్మ జలపాతం అత్యంత మనోహరంగా రంగనాయక స్వామి భక్తులను అలరించింది. నెమలిగుండం నీరు స్వామి వారి మెట్ల సమీపంలోకి వచ్చాయి. భక్తులు గుండంలోకి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి బి రమేష్, సిబ్బంది సూచించారు.

## లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూడడం సంతోషాన్నిస్తోంది

### పొంగూరు రమాదేవి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే.. చాలా సంతోషంగా ఉందని మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి వ్యాఖ్యానించారు.. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు అండగా నిలిచిన చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె వెల్లడించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 42వ డివిజన్లో పర్యటించిన ఆమె.. స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. వర్షంలోనూ ఆమె పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా రమాదేవి మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 1న సెలవు కావడంతో.. ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆమె అన్నారు. 42వ డివిజన్లో 931 మంది గాను 39 లక్షల 31 వెయ్యిని అందజేసినట్లు రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత మొయినుద్దీన్, స్థానిక నేతలు ఉన్నారు.

## ఒక రోజు ముందే రాష్ట్రమంతటా పింఛన్ల పండుగ

### ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

నెల్లూరు పట్టణంలో 35వ డివిజన్ లేక్ వ్యూ కాలనీలో ఇంటింటికి వెళ్లి అవ్వ,తాతలకు పెన్షన్లను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పంపిణీ చేసారు. పెన్షన్ల పంపిణీ విషయంలో చెప్పిన మాటకు కట్టుబడి ఉదారంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటయని తెలిపారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవనాడి పోలవరానికి అడుగు ముందుకు పడలేదనీ ఈరోజు కేంద్రం సహాయ సహకారాలతో చంద్రబాబు నాయుడు పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నారని ప్రపంచంలోనే అతి మంచి రాజధాని ఏర్పాటుకు చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచలనాయుడు, కో ఆప్షన్ మెంబర్ షేక్ వహీదా, టిడిపి నాయకులు బర్నాబాస్, యాకసిరి ప్రశాంత్ కిరణ్, వాసిరెడ్డి చంద్రనాగ్, లక్ష్మీరెడ్డి, షంషుద్దీన్, మల్లి కుమార్ రాజా, రవి, మాముదూరు ప్రసాద్, అంకోష్ నాయుడు, గురవయ్య, గిరీష్, శీను, రామిరెడ్డి, మల్లి రవి, మల్లికార్జున, ఆనంద్‌రావు పాల్గొన్నారు.

# వృక్షో రక్షతి రక్షితః

## వీసీ ప్రొఫెసర్ మూర్తి

### వనం-మనం కార్యక్రమంలో పాల్గొన్న రిజిస్ట్రార్ హరిబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

చెట్లను పెంచడం ద్వారా ప్రజలకు ఎంతగానో మేలు జరుగుతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా కనీసం ఒక్క మొక్క అయినా నాటవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. శనివారం ఉదయం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిపాలనా భవనం వద్ద ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, ఏ.కే.యూ. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వి.సి.ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయని, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఎంతగానో కాపాడుతాయని, మేఘాలను ఆకర్షించడం ద్వారా వర్షాలను సైతం కురిపిస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మొక్కలు పెంపకం కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనం - మనం కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్శిటీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు అన్నారు. పర్యావరణ సమతుల్యత, కాలుష్య నివారణ, ప్రాణ వాయువును అందించడం, సకాలంలో వర్షాలు కురిపించడం వంటి విషయాల్లో చెట్లు ప్రస్తుత కాలానికే కాకుండా, భావి తరాలకు కూడా ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.

యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మానవాళికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తున్న మొక్కలను గ్రామాలు, పట్టణాలు, నగరాలు అనే తారతమ్యం లేకుండా అన్ని ప్రాంతాల్లో నాటడం తోబాటు వాటిని బ్రతికించుకొని భవిష్యత్ తరాలలో జీవనోపాదులకు ఉపయోగ పడే విధంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా కృషి చేయాలని కోరారు. ఎన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ అమెజాన్ ప్రాంతంలో సంవృద్ధిగా వర్షాలు కురవడం తోబాటు,అక్కడి ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారంటే అందుకు గల ప్రధాన కారణం చెట్ల పెంపకం వల్లే సాధ్యపడిందని అన్నారు. పర్యావరణ శాస్త్ర వేత్తలు సూచించిన ప్రకారం నేటి ఆధునిక కాలంలో సమాజాన్ని కాలుష్య కోరల నుంచి కాపాడేందుకోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన " ఈచ్ వన్ ప్లాంట్ వన్" కార్యక్రమంలో తప్పకుండా భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.డి.సి. డీన్ డాక్టర్ జి.సోమశేఖర,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణితో బాటు కాంట్రాక్టు అధ్యాపకులు, అతిథి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు ముందుగానే పింఛన్ల పండగ









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

వెంకటాచలం మండలం చెముడుగుంట పంచాయతీ నక్కలకాలనీతో పాటు మనుబోలు మండలం బద్దెవోలు, వెంకన్నపాళెంలో లబ్ధిదారులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఒక రోజు ముందే లబ్ధిదారులు సంతోషంగా పింఛన్ అందుకుంటున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఘోరంగా ఉన్నా పేదోళ్లకు పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో కొనసాగుతోంది. వలంటీర్లు లేకుండానే సచివాలయం ఉద్యోగులతోనే పింఛన్ల పంపిణీ జరుగుతోంది. ఈ రోజు సాయంత్రానికి 99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తికాబోతోంది. మిగిలిన వారికి పంపిణీ రేపు పూర్తి చేస్తారు.అసలు సామాజిక పింఛన్ పథకాన్ని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అన్నారు. పెద్దాయన ఎన్టీఆర్ రూ.30తో పింఛన్ పంపిణీ మొదలుపెట్టారన్నారు. ఆ తర్వాత రూ.75కి, కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.200కి, చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలోనే రూ.1000కి, అనంతరం రూ.2 వేలకు పెంచారన్నారు. రూ.2 వేలు నుంచి రూ.3 వేలకు పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ముక్కుతూ, మూలుగుతూ ఐదేళ్లు పట్టిందని ఆక్షేపించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు ఒక్క రోజే రూ.1000 పెంచి రూ.4 వేలకు చేర్చారు. ఆ పెంపును మూడు నెలల ముందు నుంచే వర్తింపజేసి ఫస్ట్ నెలలోనే రూ.7 వేలు ఇచ్చారన్నారు. నెలకు సుమారు రూ.2800 కోట్లకు పైగా పేదోళ్ల పింఛన్ల కోసం పంపిణీ చేయడం దేశంలోనే ఒక చరిత్ర అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కూడా త్వరలోనే అందుబాటులోకి రానుందన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలుచేయబోతున్నారన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించి మేజర్ పంచాయతీ అయిన చెముడుగుంటను సమగ్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. సమస్యల పరిష్కారంలో ఎస్టీలకే మొదటి ప్రాధాన్యం అన్నారు.

## ఎంపీ మాగుంట పర్యటన వివరాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను ఎంపీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఈ నెల 1, 2వ తేదీలలో జరుపు పర్యటనా కార్యక్రమం వివరాలు వెల్లడించారు. ఈ నెల 1వ తేదీ సాయంత్రం 5గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. సాయంత్రం 6గంటలకు ఒంగోలులో జరిగే స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. సాయంత్రం 7గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ నెల 2వ తేదీ ఉదయం 8గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 10గంటలకు ఒంగోలులో కాపు కళ్యాణ మండపంలో ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బాల నాగేంద్రం నిర్వహించే రక్తదాన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావుతో కలిసి పాల్గొంటారన్నారు. ఉదయం 11గంటలకు ఒంగోలులో డి.ఆర్.ఆర్. మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉప ముఖ్యమంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా షేక్ రియాజ్ నిర్వహించే మెగా రక్తదాన శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో దామచర్ల జనార్ధన్‌రావుతో కలసి పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు.

## జిల్లా అంతా వానలు ఇళ్లల్లోనే ప్రజలు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా జిల్లా అంతట గత రాత్రి నుండి వానలు కురుస్తున్నాయి. దీంతో ఇళ్లల్లోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండిపోయారు. గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో చిన్న చిన్న వ్యాపారాలు ఇబ్బందులు పాలయ్యారు. ముఖ్యంగా నెల్లూరు పట్టణంలోని ప్రధాన వీధులంతా ఈ చిన్న చిన్నవానకే రోడ్లలో నీళ్లు నిలిచి బురద మయంగా తయారయ్యాయి. దీంతో పట్టణ ప్రజలు బయటికి రావాలంటేనే ఇబ్బంది పడ్డారు. ఒకపక్క ప్రభుత్వము మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిస్తుంది. రాష్ట్ర మొత్తం మీద భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నాయని ఎవరు కూడా అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకి ఎవరూ రావద్దని ప్రభుత్వం హెచ్చరికల జారీ చేయడంతో ప్రజలు కూడా ఇళ్లల్లోనే పరిమితమయ్యారు. నెల్లూరు పట్టణంలో శనివారం ఉదయం నుంచికూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రజలు భయపడి ఎవరు కూడా ఇళ్లల్లో నుండి బయటకు రాలేదు. పట్టణంలోని ప్రధానంగా ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ అంతా బురదమయంగా తయారయ్యాయి. ఈ వానలు రైతులకు పోరాట కలిగించిన ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు కూడా తీవ్ర ఇబ్బంది గురి అయ్యారు. ఏడో తరగతి వాళ్లతో ఎప్పుడు కెక్కిరిసే రైల్వే స్టేషన్, ఆత్మకూరు బస్టాండు ప్రయాణికులు లేక వెలవెలబోయాయి.

## వరదలంటే భయం భయం

### సగిలేరు కాలువను పరిశీలించిన కమీషనర్ ముందస్తు చర్యలకు శ్రీకారం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)

వరదలు వస్తున్నాయంటే గిద్దలూరు పట్టణంలోని సగిలేరు ప్రాంతంలో నివసించే ప్రజలకు భయం. భయం. సగిలేరు ఉగ్రరూపం దాల్చిందంటే సుమారు 10 అడుగుల మేర వరద నీరు ముంచేస్తుంది. ఆకస్మికంగా రాత్రిళ్ళు వచ్చిందంటే ప్రాణ నష్టం ఉంటుంది. దశాబ్ద కాలంలో రెండు సార్లు వచ్చిన వరద తాకిడికి సగిలేరు ప్రాంతంలో సామాన్య ప్రజలు ఇళ్ళలోని సామాన్లతో సహా మొత్తం కోల్పోయారు. బాధితులకు కనీస సహాయం అందలేదు. ముందస్తు జాగ్రత్తలతో పరిశీలించిన కమీషనర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిల ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని సగిలేరు వాగును శనివారం కమీషనర్ డి.వెంకటదాస్ పరిశీలించారు. వరద ఉధృతికి సగిలేరు ప్రవాహం ఎక్కువగా వస్తే ప్రజలకు నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## కత్తి చంద్రయ్య స్మారకంగా ప్రాథమిక వైద్యశాలకు మెటీరియల్ వితరణ

(షణ్ముఖ వెలుగు, నాగులుప్పలపాడు, ఆగస్టు 31)

పేదల కలెక్టర్ కత్తి చంద్రయ్య శత జయంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన నాగులప్పలపాడు మండలం పోతవరం గ్రామం ప్రాథమిక వైద్యశాలకు అవసరమైన మెటీరియల్ వితరణ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో కత్తి చంద్రయ్య కుమారుడు డాక్టర్ ప్రఫుల్ చంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాన్న కత్తి చంద్రయ్య జన్మభూమికి ఎంత కొంత తోడ్పాటుని అందించాలనే ఉద్దేశంతో ప్రాథమిక వైద్యశాలకు అవసరమేన మెటీరియల్‌ని అందచేసినట్టు ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ కుర్చీలు , సెలైన్ స్టాండ్లు , ఫోల్డెడ్ పరుపులు, మామూలు పరుపులు, రోగుల పరీక్షకు ఉపయోగపడే టేబుల్ తదితర పని వస్తువులు పోతవరం ప్రాథమిక వైద్యశాలకు అందజేశారు. జన్మభూమి పథకంలో చంద్రయ్య పేరు మీద మ్యాచింగ్ గ్రాండ్ అందించి నిర్మించిన ప్రాథమిక వైద్యశాల ఉన్నతికి తోడ్పాటునందిస్తామని, స్థానిక ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సాయం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఫార్మాసిస్టు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రతినిధులు రావిపాటి రామాంజనేయులు, నార్ని అంజయ్య , నార్ని చెంచయ్య, కే.సుబ్బారావు, కత్తి కళ్యాణ్ పి.రమేష్, వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకెళ్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు 11 వ డివిజన్ ఎన్టీఆర్ నగర్లో మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శుక్రవారం ఉదయం 6 గంటలకే టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మునిసిపల్ కమిషనర్ సూర్య తేజలతో కలిసి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మంత్రి పెన్షన్ పంపిణీ చేస్తుండడంతో అటు పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేయగా, ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి నారాయణ పనితీరును మెచ్చుకున్నారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా ఇంటి వద్దకు వచ్చిన మంత్రిని లబ్ధిదారులు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్ నగదు అందుకుని, అభినందనలు తెలియజేశారు. పలువురు వారి సమస్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ రోజు తెల్లవారుజాము 6 గంటల నుంచే అధికారులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులైన వారందరికి పెన్షన్ నగదును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విధంగా చెప్పిన సమయానికి పెన్షన్ పంపిణీ చేయడం మూడో నెల అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల ఒకటో తేదీ పెన్షన్ పంపిణీ చేయాలని ఉన్నప్పటికీ... ఈ నెలలో మాత్రం ఒకటో తేదీ ఆదివారం రావడంతో అధికారులను ఇబ్బంది పెట్టకూడదని ఉద్దేశంతోనే ఒకరోజు ముందుగానే పింఛన్ పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అయితే ఈ క్రమంలో రెండవ తేదీ పెన్షన్ ఇవ్వాలని సూచించిన... ఇచ్చిన మాట ప్రకారం ఒకటే తేది పింఛన్ పంపిణీ చేయాలని, ఒకటో తేదీ ఆదివారం వచ్చిన నేపథ్యంలో సీఎం నిర్ణయంతో ఓ రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్ నగదును ఇంటింటి కెళ్ళి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒకవైపు వర్షం పడుతున్నప్పటికీ ఇంటింటికి వెళ్లి పెన్షన్ నగదును అందజేస్తుండడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం పెన్షన్ నగదు కోసం కూటమి ప్రభుత్వం సంవత్సరానికి 36 వేల కోట్ల రూపాయల నగదును వెచ్చిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ అవగాహన పాలన రాహిత్యంతో ఖజానా ఖాళీ అయిందని మండిపడ్డారు. అయినప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు సమయానికే పెన్షన్ నగదు ఇంటింటికి తీసుకెళ్లి ఇచ్చేలా ఆదేశించడం కూటమి ప్రభుత్వానికి ఉన్న కమిట్మెంట్ అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ పంపిణీ మొదలుపెట్టిన అధికారుల అందరికీ తాను

- జోరు వర్షంలో సైతం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేసిన మంత్రి
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి పెన్షన్ల పంపిణీ
- ఒకటో తేదీకి అధికారులకు సెలవు కావడంతో ముందురోజే పెన్షన్ల అందజేత
- సంవత్సరానికి **36** వేల కోట్ల రూపాయలు పెన్షన్ల పంపిణీ
- రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం
- గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- అవగాహనరాహిత్య పాలనతో వ్యవస్థలన్నీ సర్వనాశనం చేసిందని మండిపాటు
- వేలకోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టించారని ఆగ్రహం
- గత ముఖ్యమంత్రి ప్రజల్లోకి వస్తే కదా సమస్యలు తెలిసేది అంటూ చురకలు
- గత ముఖ్యమంత్రి ఈగోతో ఎవరిని అరెస్ట్ చేద్దామా,
- ఎవరిని జైలులో పెడదామా అని ఆలోచనే తప్ప పరిపాలన లేదు
- ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు వ్యూహాత్మకంగా రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు
- నెల్లూరులో అర్ధాంతరంగా ఆగిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- నేటి ఉదయం **11:30** గంటలకు పునః ప్రారంభం
- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం గత ప్రభుత్వం రకరకాలుగా డైవర్ట్ చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖలో 2023-24 సంవత్సరానికి గాను మొదటి ఆరు నెలలకు 454 కోట్ల రూపాయలు ఇస్తే... ఆ నిధులను మున్సిపాలిటీకి ఇవ్వమని చెబితే గత ప్రభుత్వం ఆ నిధులను కూడా ఏ విధంగా వాడేసారో అర్థం కావట్లేదని మంత్రి నారాయణ ఆగ్రహించారు. వాటితో పాటు పంచాయతీ డిపార్ట్మెంట్కు ఇచ్చిన 900 కోట్ల రూపాయలను కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు. ఈ నిధులన్నీ కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు లోకల్ బాడీలకి ఇస్తుందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారులు వచ్చాక ముందుగా లోకల్ బాడీస్ బలోపేతం కావాలనే ఉద్దేశంతో ఓ ప్రణాళికబద్ధంగా పరిపాలన విధానాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాహకం కారణంగా ఖజానా ఖాళీ అయినప్పటికీ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయమని భావించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 454 కోట్ల రూపాయలను మున్సిపల్ శాఖకు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విధులను మున్సిపాలిటీలకు ఇస్తే మళ్లీ కేంద్రం నిధులను మంజూరు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మ్యాచింగ్ ఫండ్ లేని వాటిని ఎవరు వదులుకోరని చెప్పారు. అలాంటిది గత ప్రభుత్వం ఆ నిధులను వదిలేసిందంటే... ఆ ప్రభుత్వానికి ఫైనాన్షియల్ డిస్ప్లే లేదని మండిపడ్డారు. అసలు ముఖ్యమంత్రి ప్రజల్లోకి వస్తే వారి బాధేందో తెలుస్తుందని..

కానీ గత ముఖ్యమంత్రి కేవలం ఇంటికే పరిమితమయ్యారని... దాంతో ప్రజల కష్టాలు ఆయనకు తెలియలేదని ఎద్దేవ చేశారు. దాని కారణంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పోగొట్టు కున్నారని దుయ్యబడ్డారు. 2014-19 లో తాను మంత్రిగా ఉన్న సమయంలో విరివిగా టిడ్కో గృహాలను మంజూరు చేయిస్తే... వాటిని గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. దానిద్వారా లబ్ధిదారులకు నిరాశ మిగిలిందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఆలోచించకుండా గత ముఖ్యమంత్రికి పరిపాలన తెలియక ఇగో తో ఎప్పుడు ఎవరిని అరెస్ట్ చేద్దామా ఏమి ఇబ్బంది పెడదామా అనే పరిపాలన సాగించారన్నారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రాష్ట్ర అభివృద్ధి వైపు దిశగా ముందుకెళు_న్నారన్నారు. అందులో భాగంగా నెల్లూరులో ఈరోజు 11.30 గంటలకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పునః ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 2014- 19 లో 90 శాతం మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే గత ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఆగిపోయిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన దశలవారీగా పూర్తిచేసి ప్రజా సుపరిపాలన అందజేస్తుందని మంత్రి నారాయణ ఘంటాపదంగా తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు..

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక్కరోజు ముందే పెన్షన్ అందజేయడం ఒక చరిత్ర అని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. వాలంటీర్లు ఉంటేనే పెన్షన్ అందజేయగలమని వైసిపి డ్రామాలాడింది అన్నారు.. అయితే టిడిపి ప్రభుత్వం వచ్చాక అధికారులతో ఒక్కరోజే 95% పెన్షన్ అందజేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయినప్పటికీ కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు టెంకాయ కొట్టి మంత్రి నారాయణ గారు ప్రారంభిస్తారు అన్నారు. చంద్రబాబు పాలనలో తప్పకుండా రాష్ట్రం బాగుపడుతుంది అన్నారు. నెల్లూరు సిటీతో పాటు.. రాష్ట్రాన్ని అవినీతి రహిత పాలన అందిస్తారన్నారు రాష్ట్రంలో నూతనంగా అనేక పరిశ్రమలు వస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు విజేత రెడ్డి, టిడిపి నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా యర్రగొండపాలెంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 31)

తుఫాన్ కారణంగా యర్రగొండపాలెం మండలంలో అత్యవసర సహాయం, సమాచారం కోసం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ హరిబాబు తెలిపారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు, వేగవంతమైన గాలులు వీచే ప్రమాదం ఉన్నది... కావున సదరు కారణాల రీత్యా యర్రగొండపాలెం మండలంలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాత మిద్దెలు, పాడుబడిన కట్టడాలు క్రింద నివశించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాగులు వంకలు పొంగిపోతున్నందున ప్రస్తుతం వాటిని దాటే ప్రయత్నం చేయరాదని, సదరు విషయములపై మండలంలోని గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ గ్రామాలలో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. మండల కేంద్రం నందు కంట్రోల్ రూము ఏర్పాటు చేసామన్నారు. తుఫాను వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన యెడల 9398818629 ఫోన్ నెంబర్‌ను సంప్రదిచాలని తహసీల్దార్ హరిబాబు తెలిపారు.



# శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి

### సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ ఘన వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపండి. మీ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన అందరికీ పదవీవిరమణ, బదిలీ అనేవి తప్పనిసరి అన్నారు. ఇన్నాళ్లు తల్లిదండ్రులు కుటుంబం కోసం ఎంతో కష్టపడి ఉంటారు. పిల్లలు వారికి కావాల్సినవి అందించి, వారితో సమయం గడపండి. ఎంతో సంతోషపడతారు.ఆరోగ్యంపై దృష్టి సారించాలి. వ్యాయామం, పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఎటువంటి అవసరమైన సంప్రదించాలన్నారు. ఏ సమయంలో అయినా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తామన్నారు. డీఏఆర్ నందు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేస్తున్న ఏఆర్ఎస్సై-767 కె. ప్రసాద్, సంతపేట పీఎస్‌నందు విధులు నిర్వహిన్న హెచ్‌సీ- 72, యం. శ్రీనివాసులును ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు వారి కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో జ్ఞాపికతో పూలమాలలతో సత్కరించి, వారి సేవలను కొనియాడి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఏఆర్ఎస్సై-767 కె. ప్రసాద్ 1990 న విధులలో చేరి, సుమారు 34 సంవత్సరాలు ఇంటలిజెన్స్, గ్రేహౌండ్స్, డీఏఆర్‌నందు సేవలను అందించారు. హెచ్‌సీ 72 యం శ్రీనివాసులు 1985న విధులలో చేరి, సుమారు 39 సంవత్సరాలు జిల్లాలోని పలు స్టేషన్ లలో సేవలను అందించారు. ప్రస్తుతం సంత పేట స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న యస్.పి.కి ధన్యవాదాలు తెలిపారు పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు. మమ్మల్ని ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలకడం, సత్కరించడం మా జీవితంలో ఎన్నటికీ మరువలేమని ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, టౌన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సంతపేట సీఐ శ్రీనివాసరావు, ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్, అసోసియేషన్ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పదవీ విరమణ పొందుతున్న అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి



## టీడీపీ హయాంలో రూ.580కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనీజీకి శ్రీకారం
## 82 శాతం పనులని పూర్తి చేసిన టీడీపీ ప్రభుత్వం
## దోమలులేని నగరంగా మార్చేందుకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెచ్చాం
## గత అయిదేళ్లలో కేవలం 2 శాతానికి మించి పనులు చేయలేకపోయిన జగన్ ప్రభుత్వం
## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడిన గత వైసీపీ ప్రభుత్వం
## రాష్ట్రంలో ప్రస్తుతం ఖజానా ఖాళీ... నిధులన్నీ ఎమయ్యాయో తెలియదు
## ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తామన్న రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులన్నీంటిని పునఃప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పునఃప్రారంభ పనులను మంత్రి ప్రారంభించారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూగర్భడ్రైనేజీ బ్లూప్రింట్ ప్లానింగ్‌ను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంత్రి పరిశీలించి... పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదనంతరం రోడ్‌కట్టింగ్ మిషన్‌తో మంత్రి స్వయంగా పనులు ప్రారంభించారు. దీంతో అక్కడ ఉన్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. ఏళ్లతరబడి ఆగిపోయిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి నారాయణ చొరవతో పునర్జీవం వచ్చిందంటూ సంతోషించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ 2014–19లో తాను మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.580 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయించామన్నారు. అదేవిధంగా రాబోయే తరాల వారిని దృష్టిలో పెట్టుకుని నగరవాసులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు సంగం బ్యారేజి నుంచి మరో రూ.550 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా గత టీడీపీ ప్రభుత్వహయాంలోనే 95 శాతం మేర పనులన్నీ పూర్తయ్యాయని, కేవలం 5 శాతం పనులు మాత్రమే ఉన్నాయన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజికి సంబంధించి గత ప్రభుత్వంలో కేవలం రెండు శాతం పనులు మాత్రమే చేశారని మండిపడ్డారు. మిగిలిన పనులు చేసి ఉంటే మూడు నెలల్లో అయిపోయి ఉండేవన్నారు. గత ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని సర్వనాశనం చేశారని తెలిపారు. 427 కిలోమీటర్ల లైన్ వేయాల్సి ఉంటే 390 కిలోమీటర్లు టీడీపీ ప్రభుత్వంలోనే అయిపోయిందని, మిగిలింది 36 కిలోమీటర్లేనని, అయితే దాన్ని కనీసం టచ్ కూడా చేయలేదన్నారు. చిన్నచిన్న పనులు కూడా చేయలేక గత ప్రభుత్వం చతికిలపడిందని ఆగ్రహించారు. ప్రజలకు ఉపయోగకరమైన ఈ పనులను ఎల్ అండ్ టీ కంపెనీవారితో మాట్లాడి ఆగిపోయిన పనులను పునఃప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు వారు గత ప్రభుత్వం డబ్బులు ఇవ్వలేదని చెప్పడంతో తాను వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేలా రూ.15 కోట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం, మరో రూ.3 కోట్ల తాగు నీటి పథకం కోసం అందజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి మీద నమ్మకంతో ఎల్ అండ్ టీ కంపెనీ వారు పనులు ప్రారంభిస్తున్నామని చెప్పినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు తాము ఏదైతే మాట ఇచ్చామో అవన్నీ పూర్తి చేస్తామని నెల్లూరు ప్రజలకు మంత్రి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం ఏమి చేసిందో తెలియదు గానీ... ఖజానా మాత్రం ఖాళీ చేసిందని మండిపడ్డారు. మున్సిపల్ శాఖకు ఇవ్వాల్సిన నిధులు ఏమి అయ్యాయో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిపోయిన నిధులన్నీ తీసుకొచ్చేందుకు ఢిల్లీకి వెళ్లి మాట్లాడినట్లు చెప్పారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల అభ్యున్నతి కోసం రూ.454 కోట్ల నిధులు మంజూరు చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రణాళిబద్ధంగా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఆ నిధులను వెచ్చించనున్నట్లు మంత్రి చెప్పారు. కేంద్రమిచ్చిన రూ.5300కోట్లు నిధులకి మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వక జగన్ ప్రభుత్వం తీసుకురాలేకపోయింది. అలా ఎన్నో రూ.వేల కోట్లు వెనక్కిపోయాయని ఆగ్రహించారు. గత ముఖ్యమంత్రి ఇంటికే పరిమితం కావడంతో రాష్ట్రపరిపాలన అదోగతిపాలైందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం వేల కోట్ల నిధులను పోగొట్టిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో రాష్ట్రంలో ఖజానా ఖాళీ అయిన నేపథ్యంలో కాస్త టైమ్ ఇస్తే... కూటమి ప్రభుత్వం అన్ని చక్కదిద్దుతుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, 54 డివిజన్ ఇన్‌చార్జ్ జహీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, కమిషనర్ సూర్యతేజ, ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, టీడీపీ ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి ఘనస్వాగతం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)

సెప్టెంబర్ నెల ఫించన్ పంపిణీ ప్రారంభోత్సవానికి వచ్చిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ డి.వెంకటదాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ పింఛన్‌ల పంపిణీ సమర్ధవంతంగా నిర్వహించాలని నగర పంచాయతీ సిబ్బందికి సూచించారు.

# మన టిడిపి యాప్‌లో కష్టపడిన వెంకటేశ్వర్లుకి ప్రశంసా పత్రం

## డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా అందజేత



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 31)

ఆగస్టు 31న సాయంత్రం నాలుగు గంటలకు కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు మన టిడిపి ఆప్ నందు రాష్ట్రంలో ర్యాంకు సాధించి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్రశంసా పత్రాన్ని పెదశర్లోపల్లి మండలం వెంగళాయపల్లి గ్రామ కాపురస్తులు మండల సోషల్ మీడియా అధ్యక్షులు కరణం వెంకటేశ్వర్లు వారికి ఎమ్మెల్యే చేతులు మీదగా అందుకున్నారు. రాత్రింబవళ్లు కష్టపడి మన టిడిపి యాప్ నందు రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోస్టులు పెట్టి తెలుగుదేశం పార్టీ వైపు ఓటర్సును మలిచి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారం తెచ్చినందుకు ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం వెంకటేశ్వర్లుకి పెదశర్లోపల్లి మండలంలో వెంగలాయపల్లి గ్రామం నందు వారికోసం నామినేడు పోస్టు కూడా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహసింహారెడ్డి ఇచ్చారు. అభినందించిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమూరు రామయ్య , ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య, వెంగళాయపల్లి గ్రామ సర్పంచ్ కరణం, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నుపాటి అంజయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగంటి నాగేంద్రబాబు , ప్రముఖ పారిశ్రామికవేత్త కడప ఓబుల్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ సత్తిరెడ్డి , మండల ఎస్సీ సెల్ నాయకులు జోసఫ్, వెంగలాయపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి పరిసపోగు చలపతి, మండల తెలుగుదేశం పార్టీ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు.

# లబ్ధిదారుల కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే సంతోషంగా ఉంది

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జనార్ధన్ తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని 21వ డివిజన్ నందు పర్యటించిన దామచర్ల జనార్ధన్ స్థానిక నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. వర్షంలో కూడా పింఛన్లు పంపిణీ చేయడం, లబ్ధిదారులతో మాట్లాడడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సెలవు కావడంతో ముందు రోజే పెన్షన్ల పంపిణీకి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, లబ్ధిదారుల సంక్షేమం కోసం ఆలోచించే కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని తెలియజేసారు. పోతురాజు కాలవలో ఏవైతే చెయ్యాలో డీపీఆర్ రెడీ చేసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, అంతకుముందు 89 కోట్ల 75 లక్షలు టెండర్ శాంక్షన్ చేయిస్తే ఆ వర్క్ కూడా క్యాన్సిల్ అయిందని, ఇంతవరకు వర్క్ చేయించారనేది దానిపై కూడా ఎంక్వైరీ చేయిస్తాము, ఎక్కడెక్కడ వాటర్ పైప్లైన్ మార్చాలో చూసి అవి కూడా చేస్తామని ఒంగోలు నగరంలో ఎక్కడ ఇబ్బందులు లేని ఒంగోలుగా త్వరలోనే తీసుకొస్తామని అందరం కలిసి కష్టపడతామని తెలిపారు, ఎవరు కూడా దళారులను నమ్మవద్దని ఉద్యోగాలు ఇప్పిస్తామని పనులు చేయిస్తామని మీ దగ్గర నుండి, రెండు లక్షలు, మూడు లక్షలు, డబ్బులు తీసుకుని, మిమ్మల్ని మోసం చేస్తారని అలాంటి వాళ్ళని నమ్మవద్దని తెలిపారు, ఎవరికి ఏ పని ఉన్న ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అవకాశాన్ని బట్టి ఆ పనులు చేస్తామని దామచర్ల తెలిపారు, ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాధ సుజాత, కమీషనర్ కే.వెంకటేశ్వరావు , బందారు మదన్, డివిజన్ అధ్యక్షులు బాబురావు, ఒంగోలు నగర టీడీపీ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా పనులు చేస్తే ఎవరైనా సరే ఉపేక్షించబోము

## రైతులు, పేదోళ్ల నోళ్లు కొట్టిన వారిపై చర్యల విషయంలో రాజీ లేదు
## ఇరిగేషన్‌తో పాటు హౌసింగ్ శాఖలో అవినీతి, అక్రమాలపై
## నేనే సీఎంకు ఫిర్యాదు చేసి విజిలెన్స్ విచారణ వేయించా
## ప్రధానంగా ఆ రెండు శాఖల ప్రక్షాళనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

మనుబోలు మండలం యాచవరం, కట్టువపల్లి వద్ద జైకా నిధులతో చేపట్టిన బ్రిడ్జిల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. సర్వేపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి ఎన్నికైన తర్వాత తొలిసారిగా తమ గ్రామాలకు విచ్చేసిన సోమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు యాచవరం, కట్టువపల్లి గ్రామాల ప్రజలు. 2018–19లో తెలుగుదేశం పార్టీ పాలనలో చంద్రబాబు నాయుడు సీఎంగా, నేను మంత్రిగా ఉన్నప్పుడు జైకా నిధులు రూ.9.23 కోట్లు మంజూరు చేశామన్నారు. వాటిలో మనుబోలు చెరువుకు రూ.2.62 కోట్లు, లక్ష్మీనరసాపురం చెరువుకు రూ.2.17 కోట్లు, కొలనకుదురు చెరువుకు రూ,3.38 కోట్లు కేటాయించామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆ నిధులతో పనులు పూర్తి చేయించలేకపోయారు. ఇప్పుడు యాచవరం వద్ద జైకా నిధులు రూ.40 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామన్నారు. కొనలకుదురు వద్ద సప్లయి ఛానల్ పై రూ.70 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి కూడా ఈ రోజే శంకుస్థాపన చేశామన్నారు. యాచవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం పిడూరు, కాగితాలపూరు, లక్ష్మీనరసాపురం గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా మారనుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు గూడూరు వెళ్లేందుకు ఐదు కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది. యాచవరం రైతులకు కూడా ఎంతో ఉపయోగపడనుందన్నారు. జైకా నిధులు మంజూరైన చెరువుల కింద సుమారు ఐదు వేల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందన్నారు. గతంలో కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల పాలనలో ఈ చెరువుల అభివృద్ధిని పట్టించుకున్న నాథులు లేరన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పనులు చేయకుండానే బిల్లులు భోంచేయడంపై మాత్రమే దృష్టి పెట్టారన్నారు. కొందరు సబ్ కాంట్రాక్టులు తీసుకుని పనులను ఘోరంగా చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రధాన కాంట్రాక్టరే మొదటి నుంచి పనులు చేసేందుకు సిద్ధమయ్యారన్నారు. నాణ్యత లేకుండా పనులు చేస్తే ఉపేక్షించం..రైతుల నోళ్లు కొట్టే వారిపై చర్యలు తీసుకునే విషయంలో రాజీ ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే నాసిరకంగా చేసిన పనులతో పాటు జగనన్న కాలనీల పేరుతో చేసిన దోపిడీపైనా సీఎం చంద్రబాబు నాయుడికి ఫిర్యాదు చేసి విజిలెన్స్ విచారణ వేయించామన్నారు. ఇరిగేషన్, గృహనిర్మాణ శాఖలను ప్రక్షాళన చేసేందుకు టీడీపీ– జనసేన– బీజేపీ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.





# జోరు వానలోనూ పింఛన్లను పంపిణీ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

## ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు
## ఎన్డీయే మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)

రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఒక రోజు ముందుగానే లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమైందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ప్రతి నెల 1వ తేదీన పంపిణీ చేస్తున్న పెన్షన్లు ఆదివారం సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించటంతో, శనివారం ఉదయం జోరు వానలోనూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబు, గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ డి. వెంకటదాసు, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషా వలి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తాం



## తహసిల్దార్ జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 31)

భూ సమస్యలు తక్షణమే పరిష్కరిస్తామని తహసీల్దార్ జనార్ధన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జనార్ధన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జనార్దన్ మాట్లాడుతూ రైతులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగకుండాతక్షణమే భూ సమస్యలు పరిష్కరిస్తామని, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగకుండా తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. తహసీల్దార్ జనార్దన్ కు డిప్యూటీ తహసీల్దార్ అరుణ తోపాటు ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య , జూనియర్ అసిస్టెంట్ నవీన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ నెల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31న పంపిణీ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సూచనలు మేరకు ఒంగోలు నగరంలోని 29వ డివిజన్లో డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ఒకరోజు ముందుగానే పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వచ్చి పెన్షన్ ఇస్తున్న కూటమి ప్రభుత్వానికి పెన్షన్‌దారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజి విజయలక్ష్మి డివిజన్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థి జస్వంత్‌ను అభినందించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

పంజాబ్,జలందర్‌లో సెప్టెంబర్ 9 నుంచి జరగబోవు జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి సబ్బి జస్వంత్‌ను తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అభినందించి సహకారం అందించారు. జాతీయ హాకీ క్రీడల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు.

# ఇది చెరువా లేక రోడ్డా .. ఆర్ అండ్ బి నిర్లక్షానికి నిదర్శనం

## చెరువులా మారిన రోడ్లు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 31)

కంభం పట్టణంలోని సినిమాహాలు సెంటర్‌లో రోడ్డు చెరువులా మారింది. అధికారులు పట్టిపట్టనట్లు ప్రవర్తిస్తున్నారు. పక్కనే కాలువ ఉన్నా ఉపయోగం లేకుండా పోయిందని ఎన్నిసార్లు చెప్పినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

# వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులపై దృష్టి

## జిల్లా కలెక్టర్ ఆనంద్







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

కేంద్ర ప్రభుత్వ టూరిజం ప్రాజెక్టు ప్రసాద్ స్కీం ద్వారా నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరు రూరల్ మండలంలోని నరసింహకొండ శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని టూరిజం అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన టూరిజం ప్రాజెక్టు ప్రసాద్ క్రింద నరసింహకొండలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కలెక్టర్ టూరిజం అధికారులను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎక్కడెక్కడక్కడ ఏయే అభివృద్ధి పనులు చేపట్టనున్నారో తెలుసుకున్నారు. ఆలయంలో రాగిపూత, శ్లాబు నిర్మాణ పనులు, అన్నదాన సత్రం విస్తరణ, భక్తుల విశ్రాంతి హాలు, టికెట్ కౌంటర్, క్లాక్ రూం, క్యూలైన్ల ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, ఆలయ సమీపంలోని దశావతరాల విగ్రహాల వద్ద పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రసాద్ స్కీం ద్వారా ఆలయంలో అభివృద్ధి పనులకు రూ. 18.90 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం ప్రాజెక్టు క్రింద ఆలయంలో అవసరమైన పనులకు తొలుత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భక్తులు, ఆలయ అర్చకులు, ట్రస్టుబోర్డు సభ్యులతో చర్చించి వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రధానంగా భక్తులకు అవసరమైన కనీస అవసరాలపై దృష్టిపెట్టి భవిష్యత్‌లో ఇబ్బందులు రాకుండా పనులు పూర్తిచేయాలన్నారు. ఆలయంలో భక్తులకు నీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం ద్వారా మంజూరు చేయనున్న నిధులను సద్వినియోగం చేసుకుని ఆలయంలో అభివృద్ధి పనులతో పాటు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని అధికారులకు సూచించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కలెక్టరు వెంట జిల్లా పర్యాటకశాఖ అధికారి శ్రీనివాసరావు, డిఇ వంశీకృష్ణ, ఆలయ ఈవో సుధీర్ తదితరులున్నారు.

# చంద్రబాబు పేదల పక్షపాతి అని రుజువు చేసుకున్నారు

### ఒకరోజు ముందుగా పెన్షన్ల పంపిణీ చేయడం గతంలో జరిగిందా
### సంక్షేమం అభివృద్ధి సమపాళ్ళలో చేయగల సమర్ధత చంద్రబాబుకే వుంది
### సహకరిస్తున్న టిడిపి, బిజెపి, జనసేన నాయకులకు కృతజ్ఞతలు
### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

సీఎం చంద్రబాబు నాయుడు పేదల కష్టాలు గుర్తించిన ముఖ్యమంత్రి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచిరెడ్డిపాళెం పెనుబల్లి గ్రామంలో ఎన్టిఆర్ భరోసా కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఓ వైపు వర్షం పడుతున్నా తడుస్తూనే ఇల్లిల్లు తిరిగి వయోవృద్ధులు, వితంతువులు తదితర లబ్దిదారులకు పెన్షన్లు అందచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వమైనా అయినా ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణి చేసిన చరిత్ర వుందా అని ప్రశ్నించారు. ఒకటో తేది ఆదివారం రావడంతో పేదల కష్టాలు గుర్తించి 31వ తేదీ నాడే పెన్షన్ల పంపిణి చేసి చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని రుజువు చేసుకున్నారన్నారు. ఓ వైపు సంక్షేమ పధకాలు కొనసాగిస్తూనే అభివృద్ధి చేయగల సమర్ధత చంద్రబాబు నాయుడు గారికే ఉందన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులతో సమన్వయం చేసుకొని సహకరిస్తున్న టిడిపి,బిజెపి,జనసేన నాయకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పెన్షన్ పంపిణి కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి ప్రజల వద్దకు రావడంతో ప్రజా సమస్యలు తెలుస్తాయన్నారు. అధికారుల సమక్ష్యంలో కొన్ని స్థానిక సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయన్నారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా ప్రతి నెల ప్రతి నెల ప్రజల వద్దకెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకునే అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ నరసింహులు, ఎంపిటిసి వినయ నారాయణ, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, పార్టీ ఇంచార్జ్ వినీష్ రెడ్డి, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సూరా శ్రీనివాసులు రెడ్డి, కోవూరు మాజీ ఎంపిపి యాకసిరి వెంకట రమణమ్మ. స్థానిక నాయకులు మహేంద్ర, ఎంకె మురళి, వింజం రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జోరు వర్షంలో పెన్షన్ల పంపిణీ

### 12వ వార్డు అరుంధతీయవాడలో పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే
### అధికారులను అభినందించిన కావలి ఎమ్మెల్యే కావ్య
### ఒక రోజు ముందే ఈసారి పండుగ వచ్చిందన్న ఎమ్మెల్యే కావ్య

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

కావలి నియోజకవర్గంలో తెల్లవారుజాము నుండే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జోరు వర్షంలో సైతం జరుగుతుంది. శనివారం కావలి పట్టణం 12వ వార్డు అరుంధతీయ వాడలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.. జోరు వర్షంలో సైతం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్లను ఎమ్మెల్యే అందజేశారు. వర్షంలో సైతం పెన్షన్లను పంపిణీ చేస్తున్న అధికారులను, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.. ఒకటో తారీకు ఆదివారం కావడంతో, పెన్షన్ కోసం ఎదురు చూపులు ఉండకూడదని ముందురోజే పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని, ఈసారి ఒక రోజు ముందే పండుగ వచ్చిందని ఎమ్మెల్యే గారు అన్నారు.. రాజు మంచి వాడైతే రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్న తపన ఉన్న వ్యక్తి చంద్రబాబు గారని, అందుకే ప్రకృతి కూడా పులకిస్తూ, సహకరిస్తుందని తెలిపారు. రామరాజ్యంలా చంద్రబాబు పాలన ఉందని అన్నారు. పెన్షన్లు అన్నీ శనివారమే పంపిణీ చేయాలన్న చిత్తశుద్ధితో అధికారులు, సిబ్బంది పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సాయి రామ్, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టీడీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, వార్డు నాయకులు దావులూరి దేవ కుమార్, అక్కిలగుంట సూర్య ప్రకాష్, హరి నారపరెడ్డి, పోట్లూరి శ్రీనివాసులు, మందా రమేష్, బొమ్మా రమణయ్య, వంశీ, సింగయ్య, ఎమ్మెస్, పర్వతరెడ్డి వేణు, జలదంకి శ్రీను, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# గిద్దలూరును ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలి

### నగర పంచాయతీలో పచ్చదనానికి శ్రీకారం చుట్టాలి
### పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి
### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)

గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు పట్టణాన్ని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దాలని, ముఖ్యంగా పట్టణంలో పచ్చదనానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో వీధుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు వీధులను పరిశుభ్రం చేయాలని, పట్టణంలోని సగిలేరు వాగు పరివాహక ప్రాంత ప్రజల రక్షణకు రిటైనింగ్ వాల్‌ను అతి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా రాచర్ల రైల్వే గేట్ వద్ద వాహనదారులు ఎదుర్కొనుచున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గిద్దలూరు పట్టణంలో అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ డి వెంకటదాసు, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్, నగర పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## వైద్యాధికారి డాక్టర్ ప్రియర్ష నంద

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 31)

వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ప్రియర్ష నంద కోరారు. కనిగిరి డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ సృజన ఆదేశాల మేరకు కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ నందు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రియర్షానంద మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణ మార్పులు వలన డెంగ్యూ మలేరియా అతిసారా చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో ప్రభలే వ్యాధులు వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాముఖ్యత ఎంతైనా ఉందని ఆమె అన్నారు. పిల్లలకు అస్వస్థత వచ్చిన వెంటనే తల్లిదండ్రులు వైద్యశాలకు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు, మలేరియా అధికారి రామాంజనేయులు, సచివాలయం హెల్త్ సెక్రటరీ లక్ష్మి, ఆశా కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అవ్వ తాతలకు అండగా సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 31)

అవ్వ, తాతలకు సిఎం చంద్రబాబునాయుడు అండగా నిలిచారని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ

## యాగంటి మల్లికార్జునరావు

## రూ.2730 కోట్లతో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్‌లు

## భారీ వర్షానికి లెక్కచేయకుండా లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడటం సీఎం చంద్రబాబు కే సాధ్యమని ఒక రోజు ముందుగానే అవ్వ తాతలకు పెన్షన్ ను అందించి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ప్రతి నెల 1న అందించాల్సిన పెన్షన్ పంపిణీని ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే జోరున వాన కురుస్తున్నా లెక్కచేయకుండా రూ.2730 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ను చెల్లించటం సంతోషకరమన్నారు. శనివారం యాగంటి మల్లికార్జునరావు విలేకరులతో మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం తెలుగుదేశం పార్టీకే సాధ్య మౌతుందన్నారు. ఎన్నికల ముందు నాటి ముఖ్యమంత్రి జగన్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెన్షన్లు ఇవ్వలేరని దుష్ప్రచారం చేసిన మాటలను ఆయన గుర్తు చేశారు. కల్లబొల్లి మాటలతో నాటి ప్రభుత్వం ఐదేళ్లు పాటు కాలం గడిపిందన్నారు. అభివృద్ధి లేదు.సంక్షేమం లేదు. దాడులు దౌర్జన్యాలతో వైసిపి పాలన సాగించిందన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలంతా లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. చంద్రబాబు పాలనలో పంటలు పండవని వర్షాలు పడవని దుర్మార్గపు మాటలతో వైసిపి నాయకులు దుష్ప్రచారం చేశారన్నారు. వారి మాటలకు భిన్నంగా నాగార్జునసాగర్ డ్యాం నిండడంతోపాటు, సకాలంలో వర్షాలు కురుస్తూ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలను చంద్రబాబు ఎలా తీర్చిదిద్దారో, అదే తరహా ఆంధ్రప్రదేశ్ కు కూడా అమరావతి రాజధానిని తీర్చిదిద్దుతూ గుంటూరు-విజయవాడ జంట నగరాలుగా చంద్రబాబు అభివృద్ధి చేయనున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు రానున్నాయని, ఇప్పటికే పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు కుదిరాయన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ మాటలను ఎవరూ నమ్మటం లేదన్నారు.

ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తూ, చంద్రబాబు తనదైన శైలిలో సంక్షేమ పథకాలను కూడా ఇచ్చిన గడువుకు ముందుగానే అందించటం గర్వకారణన్నారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందనుందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించి సుమారు 800 మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికే దక్కిందన్నారు. నియోజకవర్గంలోకూటమి ప్రభుత్వ నాయకులు, ఉద్యోగులు పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయం 6 గంటలకే అవ్వ తాతలకు పెన్షన్ అందించినట్లు ఆయన పేర్కొన్నారు.

# 31వ తేదీనే పింఛన్లు ఇవ్వడం దేశచరిత్రలో మొదటిసారి

### నెల్లూరు 44వ డివిజన్‌లో పెన్షన్లు పంపిణీ చేసిన డాక్టర్ సింధూర

### నగరాన్ని స్మార్ట్‌సిటీగా మార్చడమే మంత్రి నారాయణ లక్ష్యం

### మంత్రి నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 31)

దేశచరిత్రలో ఎప్పుడు, ఎక్కడ, ఎన్నడూ లేనివిధంగా 1వ తేదీకి ఒక రోజు ముందే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం ఓ సరికొత్త రికార్డ్ అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర తెలియజేశారు. నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ లీలామహాల్‌సెంటర్ పరిసర ప్రాంతాల్లోని లబ్ధిదారులకు ఆమె శనివారం ఉదయం పింఛన్లను పంపిణీ చేశారు. డివిజన్ పరిధిలోని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఆమె... వారికి ప్రభుత్వం నుంచి మంజూరైన పింఛన్ నగదును అందజేశారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా పెన్షన్ నగదు పంచేందుకు తమ ఇళ్ల వద్దకు విచ్చేసిన సింధూరతో లబ్ధిదారులు ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ సింధూర మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమర్థవంతంగా ఇవ్వగల నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నెల్లూరును స్మార్ట్‌సిటీగా తీర్చిదిద్ద గల విజన్ మంత్రి నారాయణకే ఉందని ఘంటాపథంగా చెప్పారు. ఆ దిశగా వ్యూహాత్మకంగా మంత్రి నారాయణ అడుగులు వేస్తున్నట్లు తెలియజేశారు. 1వ తేదీ ఆదివారం వచ్చిందని 31 వ తేదీనే పింఛన్లు ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి అని తెలిపారు. అధికారులు, నాయకులు సమన్వయంతో ఉదయం నుండే లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం హర్షించ దగ్గ విషయమని కొనియాడారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీల మేరకు నెల్లూరులో త్వరలో అన్నీ పనులను పూర్తి చేస్తామని సింధూర భరోసా ఇచ్చారు.

# హరితాంధ్ర కోసం అడుగేద్దాం...

### - ప్రతి ఒక్కరం మొక్కలు నాటదాం - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ





(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 31)

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి మరియు కొణిదల పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పిలుపుమేరకు పి సమూయల్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతామని, పచ్చని చెట్టు ప్రగతికి సోపాన మార్గమని, ప్రతి నీటి బొట్టు సద్వినియోగ పరుచుకోవాలని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుకోవాలని, మన ఊరూర, వాడ వాడ, ఇంట బయట, అన్నిచోట్ల మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణ బాధ్యతను మనమే స్వీకరించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

# వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)

వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు (ఆంధ్రప్రదేశ్), ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ సెక్రటరీ, కళా విభూషణ్ డాక్టర్ చీదెళ్ల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేసిన విధంగా తమ మాట నిలబెట్టుకున్నారని, ఆర్యవైశ్యుల కుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విధంగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హిందూ దేవాలయాల గురించి చర్చిస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలియజేయడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ను తొందరలోనే ఏర్పాటు చేసి చైర్మన్, కమిటీని నియమించి ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసి పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగానిలుస్తుందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు రాజీలేని పోరాటం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 31)

కనిగిరి పట్టణంలో ని యుటిఎఫ్ కార్యాలయంలో సిఐటియు కనిగిరి పట్టణ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఏఐటియుసి నాయకులు సిహెచ్ రవి, ఎం వినోద్ , ఎం కిషోర్ లు సిఐటియులో చేరటం జరిగింది. సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు వారిని యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు రాజీలేని పోరాటం ఎల్లప్పుడూ చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతుందని తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులను సాధించుకోవడం జరిగిందని తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు ఎస్కే బషీర, నరేంద్ర,పీరావాలి, కుమారి, సీతామహాలక్ష్మి, సిహెచ్ లక్ష్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మూలగుంటపాడులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 31)

మండలంలోని మూలగుంటపాడు గ్రామములో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సన్నిబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు. శనివారం నాడు ఎన్ టి ఆర్ భరోసా సామాజిక పెన్షన్లు నగదు పంపిణీ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టిడిపి న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు , 228 బూత్ కన్వీనర్ నరాల సుధాకర రావు , సచివాలయం అధికారులు మహేష్ బాబు, ప్రవల్లిక, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన బాలిక మద్దెల లావణ్య జ్యోతి కి నెలకు 15,000 వేల రూపాయలు పెన్షన్ అందించటం జరిగింది. జిటిసి కాలనీ, అమరావతి రోడ్, గాంధీ రోడ్‌లో వృద్దులకు, వితంతువులకు రూ.4000లు, దివ్యాంగులకు రూ.6000 వారి ఇంటి వద్దనే పెన్షన్ అందించారు.

# భారీ వర్షాలకు పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

### గుడ్ హెల్ప్ ఫౌండేషన్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 31)

గత రెండు రోజుల నుండి వీడకుండా భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.ఇక ఇటువంటి భారీ వర్షాల సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు చాలా అప్రమత్తంగా మరియు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉందని పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు అన్నారు.చిన్న పిల్లలను ఎటువంటి పరిస్థితులలోనూ మ్యాన్ హెుల్స్ దగ్గర లేకుండా జాగ్రత్త పడాలని,ఇంటి దగ్గర్లోనే చిన్న చిన్న కాలువలు,మురికి గుంతలు,చెరువులు వద్దకు వెళ్లకుండా చూడాలని, పిల్లలు వర్షంలో ఆడుకోవాలని ఎంత మారం చేసినా బయటకు అనుమతించవద్దని తెలిపారు. వర్షాలు ముగిసే వరకు తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేపడుతూ ఉండాలని తెలిపారు. పిల్లలను కరెంట్ స్థంబాలు వద్దకు వెళ్లకుండా చూడాలని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల దగ్గరకు రాకుండా చూసుకోవాలని సూచించారు.

# పింఛన్ల పంపిణీలో టీడీపీ నేతలు









(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 31)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సెప్టంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఆగస్టు 31 శనివారమే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో మండలంలో టీడీపీ నేతలందరూ జోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దాదాపు 90 శాతంకు పైగా పింఛన్లను లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకటో తేదీ ఆదివారం వస్తుందని ముందుగానే గ్రహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారమే లబ్ధిదారుల కళ్ళల్లో వెలుగులు







నింపాలని నిర్ణయించుకుని ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసి ఆయన పేదల పక్షపాతి అనిపించుకున్నారన్నారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, సామి రాజా, యాసీన్, బుచ్చిబాబు, మహమ్మద్, వెంకటేశ్వర్లు (సరైనోడు), కారంశెట్టి నరసింహా, మహిళా నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పల్నాడు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, ఆగస్టు 31)
మాచర్ల నియోజకవర్గం మాచర్ల మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తుఫాను పలనాడు ప్రాంతంపై ఎక్కువగా ప్రభావితం చూపనుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సూచించారు. వాతావరణ శాఖ అధికారులు పల్నాడు జిల్లాను తుఫాను ప్రభావిత రెడ్ జోన్ గా ప్రకటించారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను ప్రభావంతో చెరువులు కుంటలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని వాటి వైపుకు వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. మట్టి మిద్దెలు శిధిలావస్థకు చేరిన ఇళ్లల్లో నివసించవద్దని ప్రత్యామ్నాయ నివాసాలలో నివసించాలన్నారు. వరద బారిన పడ్డ ప్రజలను ఆదుకునేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా శంకు సురేష్, లీలా అదిత్య పుట్టినరోజు వేడుకలు




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, ఆగస్టు 31)
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మన్నారు పోలూరులో బలిజసేన నియోజకవర్గం అధ్యక్షులు, మరియు జనసేన నాయకులు శంకు సురేష్ ఇంటి వద్ద ఆయన అభిమానులు స్నేహితులు జనసేన నాయకులు కార్యకర్తల నడుమ శంకు సురేష్ మరియు లీలా ఆదిత్య జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలకు సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ మరియు తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆకుతోట రమేష్ పాల్గొని అభిమానుల స్నేహితుల మధ్య భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శంకు సురేష్, లీలా ఆదిత్య ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని బంధువులు స్నేహితులు జనసేన పార్టీ నాయకులు ఆశీర్వదించారు. జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పంపాటి నాగరాజు, దొంతు శ్రీనివాసరావు, కొట్టే వెంకటగిరి రాయల్, సాగి హరి, మోదుగుల యువరాజు, దినకర్, సెంట్రింగ్ సురేష్, ప్రసాద్, మన్నారు పోలూరు యూత్, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నెమలి గుండ్ల రంగనాయక స్వామి దేవాలయం వద్ద చిక్కుకున్న భక్తులను కాపాడిన పోలీసులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 31)
నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయానికి దర్శనం కోసం వచ్చి వరదల్లో చిక్కుకుపోయిన 150 మంది భక్తులను రాచర్ల పోలీసులు కాపాడారు. జేపీ చెరువు గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ వాగు గత 24 గంటలుగా కురిసిన భారీ వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తుంది. దీంతో దాదాపు 150 మంది భక్తులు ఆలయం వద్ద నిలిచిపోయారు. సమాచారాన్ని అందుకున్న రాచర్ల ఎస్సై హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ట్రాక్టర్ ద్వారా భక్తులను సురక్షితంగా బయటకు తీసుకుని వచ్చారు. దాదాపు రెండు గంటలకు పైగా రాచర్ల పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసుల సహకారంతో బయటపడిన భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు వరం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 31)
కనిగిరి మండలం శ్రీరంగాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేసిన వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు వరం లాంటిదని ఆయన అన్నారు, దేశ చరిత్రలో 31వ తేదీ పెన్షన్ పంపిణీ చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చరిత్ర సృష్టించారని మల్లికార్జున రావు అన్నారు. ఎన్నికల హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పెన్షన్ దారులు రుణపడి ఉంటారని ఆయన అన్నారు, వృద్ధులు వితంతువు వికలాంగుల సమస్యలపై కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని మల్లికార్జున రావు అన్నారు, వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో వెలుగు నింపుతున్నారని మల్లికార్జున రావు అన్నారు. వికలాంగులకు 6,000 నుంచి 15 వేల రూపాయల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు, వృద్ధులకు వితంతువులకు20, వృద్ధులకు, వితంతువులకు నాలుగువేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వికలాంగుల సంఘం నాయకులు పాలడుగు నాగేశ్వరరావు, తుమ్మగుంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇండ్ల రామకృష్ణ, కే.రవి,బి.బాలకొండయ్య మాలకొండయ్య, దేవండ్ల వెంకటేశ్వర్లు, బి.లక్ష్మయ్య, కొండయ్య నారా బోయిన కొండయ్య, వెంకటయ్య,యోగయ్య, మాచిపోగు చిన్న, యోహాను, బి.పెద్ద పుల్లయ్య, గడ్డం తిరిపాలు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కంభంలో కూలిన మిద్దె ముందు భాగం

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 31)
కంభంలో గత రాత్రి నుండి కురుస్తున్న వానకు పట్టణంలోని స్థానిక కాపవీధిలోని ఓ పాత మిద్దె ముందు భాగం జోరు వానల ధాటికి కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ లైనులో విద్యుత్ తీగలు తెగిపోయి రోడ్డు మధ్యలో వ్రేలాడుతున్నాయి. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా విద్యుత్ అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## ప్రతి డివిజన్‌లో పెన్షన్ పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 31)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు సూచనల మేరకు ఒంగోలు నగరంలో ప్రతి డివిజన్లో టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. సెప్టెంబర్ నెలకు సంబంధించిన పెన్షన్ ఒకరోజు ముందుగానే ఇవ్వటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.







